VISIT…

LANZAROTE Caliente.COM

చందమామ

డిసెంబర్ 1963




SATHE
SATHE'S
SHREWSBURY
BISCUITS
SHREWSBURY

చందమామ

ఈ సంచికలో కథలు - వింతలు - విశేషాలు

ఇవి గాక ఫోటో శీర్షికల పోటీ
మొదలైన మరి ఎన్నో ఆకర్షణలు.


చందమామ (అన్ని భాషలలో)

(విడి కాపీ 60 నయా పైసాలు)

సాలు చందా రు. 7-20 నయా పైసాలు

కేవలం విక్స్ వేపొరబ్ మాత్రమే
రొంప జమకూడే మూడుచోట్లా తక్షణం పనిచేస్తుంది...

రాత్రికి రాత్రే
రొంపను మాపుతుంది !



విక్స్ వేపొరబ్ రెండు విధాల పని చేస్తుంది — రాత్రి అంతా కూడా — మీ ముక్కులోనూ, గొంతుకలోనూ, ఛాతీలోనూ పనిచేసి, మీ రొంప బాధను దూరం చేస్తుంది.

రొంపతొలిచిహ్నాలు కనబడగానే, ముక్కు వెంబడి చీమిడి కారడం, గొంతుపుండూ, ఛాతీలో భారం, ఈ చిహ్నాలు కనబడగానే, విక్స్ వేపొరబ్ ఉపయోగించండి. కేవలం విక్స్ వేపొరబ్ మాత్రమే రొంప జమకూడే ఈ మూడు చోట్లా అంటే ముక్కు, గొంతుకా, ఛాతీలలో వెంటనే పనిచేస్తుంది. రొంప బాధలను రాత్రికి రాత్రే దూరం చేస్తుంది. నిద్ర పోయేముందు, విక్స్ వేపొరబ్‌ను, ముక్కు మీదా, గొంతుకమీదా, ఛాతీమీదా, వీపుమీదా బాగా రాయండి. వెంటనే మీకు, విక్స్ వేపొరబ్ చర్మాన్ని వెచ్చగా చేయడం మీకు కనబడుతుంది. అదే సమయంలో మీ సొంత శరీరపు వేడి విక్స్ వేపొరబ్‌ను సత్వరం ఔషధాల ఆవిరిగా మార్చి వేస్తుంది. ఈ ఆవిరిని మీరు రాత్రంతా ప్రతిసారి ఊపిరి పీల్చినపుడల్లా లోనికి తీసుకొంటారు. ఈ అద్భుతమైన ద్వివిధచర్య, మీరు నిద్ర పోతున్నంతసేపూ జరుగుతూనే వుంటుంది. రొంప హెచ్చుగా బాధపెట్టే, ముక్కు, గొంతుకా ఛాతీలలో ఉపశమనం కలుగజేస్తుంది. ఉదయానికల్లా మీ రొంప చాలావరకు తగ్గిపోతుంది. మీరు తిరిగి ఆరోగ్యంగా ఆనందంగా వుంటారు.

విక్స్ వేపొరబ్‌ను రొంపజమకూడే ఈ ప్రాంతాలలో మర్దనాచేయండి.

వేపొరబ్‌ను ముక్కులోపలా పట్టూరాయండి.	వేపొరబ్‌ను గొంతుకమీదా, ఛాతీమీదా మర్దనాచేయండి.	వేపొరబ్‌ను వీపు అంతటా రాయండి.



పొదుపుగల ఇంటి సీసా



సాధారణపు సీలపు సీసా



సౌలభ్య ఆకు పచ్చ డబ్బా

విక్స్ వేపొరబ్

కుటుంబములో ప్రతి ఒక్కరికీ — రాత్రికి రాత్రే రొంపను మాపుతుంది.





సాముదాయక కృషితో నాస్తి దుర్భిక్షమ్



అధికోత్పత్తికి సహకార వ్యవసాయం ఒక ఆయుధం, సహకార వ్యవసాయం ఒక జీవన విధానం. స్థానిక వనరులన్నీ సాముదాయికంగా ఉపయోగించుకుని అధికతమ ప్రయోజనాలు పొందడమే ఈ పద్ధతి యొక్క లక్ష్యం. సహకార వ్యవసాయానికి రాష్ట్రతృతీయ ప్రణాళికలో నలభై లక్షలు కేటాయింపబడ్డాయి.

సహకార వ్యవసాయ సంఘాలకు ప్రభుత్వం ఈ క్రింది సహాయం చేస్తుంది. పైలట్ ప్రాంతంలో ఉన్న ప్రతి సంఘానికి వాటాధనంలో రెండు వేల రూపాయలవరకు ప్రభుత్వం ఇస్తుంది. అయితే సంఘం రెండు వేలు సమకూర్చుకోవాలి. గిడ్డంగి నిర్మాణానికి ప్రభుత్వం అయిదువేలు ఇస్తుంది.

సామ్యవాద లక్ష్య సాధనకు
సాముదాయిక కృషి.

—అం. ప్ర. స. పౌ. సం. శా.

ఆరోగ్యము పెంచుకొనండి






సంవత్సరమంతా
ఆరోగ్యానికి
కుటుంబ మంతా సేవిస్తుంది.

వాటర్‌బరీస్ కాంపౌండు | ఎర్ర లేబిలు

కేవలం నివారిణియే కాదు నమ్మకమైన టానిక్కు కూడా.

- వాటర్‌బరీస్‌-సంవత్సరమంతా, పిల్లలకూ, పెద్దలకూ, ఆనందదాయకమైన రుచికరమైన టానిక్కు.
- వాటర్‌బరీస్ రక్తాన్ని బలపరుస్తుంది—నరాలకు సత్తువ నిస్తుంది.
- వాటర్‌బరీస్ ఆకలి పుట్టించడానికీ, జబ్బునుంచి తేరుకొనేవారికీ యిది మంచిది. ఆహార లోపాన్ని యిది పూర్తి చేస్తుంది.
- వాటర్‌బరీస్, కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సమకూర్చుకొనేటందుకు ఇది సాటి లేనిది. అనారోగ్యం, ఆకలి లోపం, అలసట, ఖనిజ లోపం, భౌతిక, మానసిక అలసట—వీటిని దూరం చేస్తుంది.





వార్నర్-లేంబర్ట్ ఫార్మసూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలలో యు. ఎస్. ఎలో స్థాపితము)

WCRY.10 TEL.

హార్లిక్స్ చేసే మంచికి ఒక ఉదాహరణ:

నాకు అసలే ఏలినాటి శని, పైగా అష్టమ రాసిలో గురువు



"నీ బాధల కారణమునకు నీ జాతకము చూడ నక్కరలేదు! నువ్వు అలిసిపోయి నీర్సముగా ఎందుకూ పనికిరాకుండా ఉన్నట్లు ఎన్నో నెలల నుండి చూస్తున్నాను! నువ్వు డాక్టరు దగ్గరకు వెడితే మంచిది!" అంది అత్తయ్య. "ఊరుకో తల్లీ, ఎప్పుడూ డాక్టర్లూ, మందులూ అనే ధోరణే నీకు" అన్నాను. కాని ఆవిడ పట్టుపట్టి నన్ను డాక్టరు దగ్గరకు తీసుకు వెళ్ళింది.



డాక్టరు నన్ను పరీక్షచేసి యిలా అన్నారు. "మీ ఒంట్లో ఏమీలేదు. మీకు నీర్సముగా, అలసటగా ఉన్నట్లు ఉండడము తగినంత పోషణ లేదనడానికి చిహ్నము. మీరు రోజూ హార్లిక్స్ త్రాగండి." నాకు హార్లిక్స్ ఎందుకు అనుకొని నేను ఎరుగున్న సిద్ధాంతితో ఆ సంగతే అన్నాను. ఆయన "డాక్టర్లు చెప్పినట్లు చేయడమే మంచిది." అన్నారు.



అందువలన, ఒక మంచి రోజు చూసుకొని హార్లిక్స్ త్రాగడము ప్రారంభించేను. నాకు క్రమంగా శక్తి ఉత్సాహములు కలిగేయి. ఇంట్లో అత్తయ్యా వాళ్ళు సంతోషించేరు. నా గ్రహస్థితి బాగుండడము వల్లనే డాక్టరు నాకు హార్లిక్స్ సిఫార్సు చేసేరని నేను ఎంతో సంతోషించేను!



హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!

ఇదుగో!
<u>మీరు</u> మాత్రమే తెరువకలిగిన కొత్త టినోపాల్ ప్యాక్!

Tinopal

టినోపాల్ ఇప్పుడు ఆకర్షణీయమైన
రంగు రంగుల కొత్త ప్యాక్‌లో
...ప్రతిచోటా దొరుకుచున్నది!



పిల్ఫర్‌ప్రూఫ్ సీల్

కొత్త అల్యూమినమ్ ప్యాక్
మీరు మాత్రమే తెరువ గలుగునట్లు
ప్రత్యేకంగా సీలు చేయబడింది.

కొంచెము టినోపాల్
తెల్లని దుస్తులను అన్నిటికన్న
తెల్లగా చేయును.



టినోపాల్, జె.ఆర్. గెయిగి ఎస్.ఎ. బాల్ స్విట్జర్లెండ్
వారి రిజిస్టరు చేయబడిన ట్రేడుమార్కు

భారతదేశంలో తయారుచేయువారు: సుహృద్ గెయిగి లి. వడి వాడి, బరోడా
సేల్సు ఆఫీస్: ఎక్స్‌ప్రెస్ బిల్డింగ్, చర్చిగేట్ బొంబాయి-1 బి.ఆర్.

Shilpi SGT. 28. TEL




చందమామ

సంచాలకుడు : 'చక్రపాణి'

"బహుమతులకు నోచుకోలేని ఒక పాఠకుడు" అన్న సంతకంతో ఎవరో మా కొక దీర్ఘమైన లేఖ వ్రాస్తూ, ఫొటో వ్యాఖ్యలపోటీలో తెలంగాణ వారికి బహుమానం ఇవ్వకుండా పక్షపాతం చూపుతున్నామని మా పై ఆరోపణ చేశారు. "ఫొటో వ్యాఖ్యల పోటీ" పెట్టినది ప్రాంతీయాభిమానాలు చూపటానికి కాదు, పాఠకులకు ఉత్సాహ మివ్వటానికి. నెల నెలా వచ్చే వేలాది వ్యాఖ్యలలో ఏది ఏ ప్రాంతం నుంచి వచ్చిందా అని చూసే వ్యవధి సంపాదక వర్గానికి ఉండదు. ఈ పోటీకి సంబంధించి సంతవరకు తుది నిర్ణయం సంపాదకుడిదే. సంపాదకుడి నిర్ణయంతో ఏకీభవించ లేని పాఠకులు పోటీ చెయ్యకుండా ఉండటం మంచిదిగాని, ఆరోపణలు చెయ్యటం తప్పు.

సంపుటి : 33 - డిసెంబర్ 1963 - సంచిక : 6



CHITRA



భారత చరిత్ర



తుఘ్లక్ వేసిన వెర్రి పథకాలు ప్రజలను చాలా రెచ్చగొట్టాయి. సుల్తాను పై అనేక ప్రాంతాల తిరుగుబాట్లు సాగాయి. క్రమ పాలన అంతమయింది. సుల్తానుకు ఆగ్రహావేశం హెచ్చిపోయింది. అతడి సామ్రాజ్యం విచ్ఛిత్తి కాసాగింది.

మొదటి రెండు తిరుగుబాట్లనూ సుల్తాను సులువుగానే అణచాడు. మొదటి తిరుగుబాటుదారు సాగర్‌ను ఏలే సామంతుడు బహాఉద్దీన్ గుర్‌షాస్ప్ అనేవాడు; ఘియాసుద్దీన్ మేనల్లుడు. 1326 లేక 1327లో జరిగిన ఈ తిరుగుబాటును సుల్తాను అణచి పెట్టి, బహాఉద్దీన్ చర్మం ఒలిపించి, "రాజద్రోహుల గతి ఇంతే", అని ప్రకటన చేయించాడు. మరుసటి సంవత్సరమే ముల్తాన్, సింద్, ఉచ్ సంస్థానా లేలే బహ్రాం ఐబ అనే వాడు మరింత తీవ్రంగా తిరుగుబాటు చేశాడు.

సుల్తాన్ ఇతన్ని ఓడించి, తల గొట్టించి, ఆ తలను ముల్తాన్ కోట ద్వారానికి వేళ్ళాడగట్టించాడు.

ఇట్టి చర్యల వల్ల తిరుగుబాట్లు తగ్గకపోగా హెచ్చాయి. 1335 తరవాత హిందూ సామంతులూ, ముస్లిము గవర్నరులూ ఒకరొకరే స్వాతంత్ర్యం ప్రకటించసాగారు. మాబారు గవర్నరు తన పేర నాణాలు కూడా అచ్చు వేయించాడు. సుల్తాను ఇతని పైకి సైన్యాన్ని తీసుకుని బయలుదేరాడుగాని, మార్గమధ్యంలో సైన్యాలు కలరా వాత పడ్డాయి.

ఆ విధంగా మదురలో ముస్లిము రాజ్యం, విజయనగర రాజ్యం మీద 1377-78లో ఓడిపోయినదాకా సాగింది.


1338లో బెంగాలు గవర్నరు ఫక్రుద్దీన్ ముబారక్ షా స్వాతంత్ర్యం ప్రకటించి తన పేర నాణాలు వేయించాడు. 1340-41లో

27. ఫీరూజ్ షా

అయోధ్య, జఫరాబాద్‌ల గవర్నరు ఐనుల్ ముల్క్ తిరుగుబాటు అమిత ప్రబలమైనది. 1342 నాటికి ఈ తిరుగుబాట్లు అంత మయిన మాట నిజమేగాని, రాజ్యం నిర్వీర్య మయింది, సుల్తాను శక్తులు పూర్తిగా ఉడిగిపోయాయి.

సుల్తానుకు చిక్కులు తీరలేదు. తెలంగాణంలో ప్రోలయనాయకుడూ, అతని అనంతరం కాపయనాయకుడూ ముస్లిము పరిపాలనను ప్రతిఘటించి హిందూ పరిపాలన ఏర్పాటు చేశారు. హొయసల రాజైన మూడవ వీరబల్లాలుడు వారికి సాయం చేశాడు. కృష్ణాతీరాన అలాటి ఉద్యమమే సాగింది. దక్కనులో విజయనగర రాజ్యమూ, ఇతర హిందూ రాజ్యాలూ ఏర్పడ్డాయి. 1347లో దేవగిరి తిరుగుబాటు చేసింది. అక్కడ బహ్మనీ రాజ్యానికి శంకు స్థాపన జరిగింది.

తిరుగుబాటుదార్లను అణచటానికి ఒక చోటి నుంచి మరొక చోటికి పరిగెత్తుతూ ముహమ్మద్ బిన్ తుఘ్లక్ 1351 మార్చి 20 న మరణించాడు. "ప్రజలకు సుల్తాను పీడా, సుల్తానుకు ప్రజల పీడా విరగడ అయింది," అన్నాడు ప్రసిద్ధ చరిత్ర కారుడు బదాఊనీ.



ముహమ్మద్ బిన్ తుఘ్లక్ ఆకస్మికంగా యుద్ధరంగాన చావటంతో, సైన్యం నిర్వీర్యం కాకుండా చూడటానికి గాను పెద్దలు ఫీరూజ్ షా అనే వాణ్ణి సుల్తానుగా ప్రకటించారు. ఈ లోపల ఢిల్లీలో కొందరు ఒక కుర్రవాణ్ణి తెచ్చి, అతను చనిపోయిన సుల్తాను కొడుకని చెప్పి సింహాసనం ఎక్కించారు. కాని చివరకు ఆ కుర్రవాడే ఫీరూజ్‌ను సుల్తానుగా ఆమోదించి, శరణుజొచ్చాడు.

ఫీరూజ్ అసమర్థుడు, "పిచ్చి" తుఘ్లక్ ఆఖరు దినాలలో ఏర్పడిన అరాచకాన్ని సరి చెయ్యటం అతనికి సాధ్యం కాలేదు. సామ్రాజ్యంలో కొన్ని ప్రాంతాలు విడి

పోయాయి. ఫీరూజ్‌కు యుద్ధదక్షత కూడా లేదు. కాని యుద్ధాలు చేశాడు. ఒక్కొక్క సారి విజయం సిద్ధించనున్న తరుణంలో వెనక్కు వచ్చేశాడు. ఇతని నగరకోట యుద్ధం ఒకందుకు ప్రసిద్ధమయింది; ఆ సమయంలో అతను జ్వాలముఖీ దేవాలయం లోని 300 సంస్కృత గ్రంథాలను పర్షియనులోకి అనువదింప జేయించాడు.

అతను మత దురహంకారి, హిందువులను పీడించాడు. ఈజిప్టులో ఉండే ఖలీఫాకు తాను సామంతునని చెప్పుకున్నాడు. పూర్వం ఏ ఢిల్లీ సుల్తానూ ఈపని చేసి ఉండలేదు. తన ప్రజలను ఇస్లాములో చేరమని కూడా ఇతను ప్రోత్సహించాడు.

ఫీరూజ్‌కు ఖానిజహాన్ మక్బూల్ అనే మంత్రి ఉండేవాడు. ఇతను మొదట తెలంగాణానికి చెందిన హిందువుడు. ఇతను ఇస్లాం మతం పుచ్చుకుని ముహమ్మద్ బిన్‌తుగ్లక్ హయాంలోనే రాజోద్యోగి అయి, క్రమంగా పైకి వచ్చి ఫీరూజ్‌కు మంత్రి అయాడు. ఇతని దక్షత వల్లనే రాజ్యం నడిచింది. ఇతను 1370 లో మరణించగా ఇతని కొడుకు జూనషా అనేవాడు ఆ పదవిలోకి వచ్చాడు.

ఫీరూజ్ 37 ఏళ్ళు పరిపాలించాడు. ఇతని పాలనలో ప్రజలు సుఖపడ్డారనే చెప్పాలి. మంగోలుల దాడు లేవీ జరగలేదు. వ్యవసాయం నీటి పారుదల సౌకర్యాలతో బాగుపడింది. రైతులు బాగుపడ్డారు. అతను అనేక నగరాలు కట్టించాడు. జౌన్‌పుర్, ఫతేహాబాద్, హిస్సార్, ఫీరూజ్పుర్, ఫీరూజాబాద్ మొదలైనవి అతను కట్టించినవే. అతను ఢిల్లీ శివార్లలో 1200 ఉద్యానాలు వేయించాడు.

చివరి రోజులలో ఫీరూజ్‌కు మతి చలించింది. దీనికి కారణం అతని పెద్ద కొడుకు 1374 లో చావటం. 1388 సెప్టెంబరు 20 న ఫీరూజ్ మరణించాడు.





మహాభారతం

ఆ రాత్రి పాండవులకు ఆశ్రమంలో ఎంతో ఆనందంగా గడిచింది, వారు తమ తల్లికి నాలుగు పక్కలా పడుకుని నిద్రపోయారు! మర్నాడు కూడా వారు ధృతరాష్ట్రుడి ఆశ్రమంలోనే ఉండి, ఆయన తినే ఆహారమే తాము కూడా తిన్నారు. మూడవ నాడు కాలకృత్యాలు ముగించి ధర్మరాజు ధృతరాష్ట్రుడి అనుమతితో, తన తమ్ములనూ, అంతఃపుర స్త్రీలనూ, పరివారాన్నీ వెంటబెట్టుకుని ఆ ప్రాంతమంతటా చూసి రావటానికి బయలుదేరాడు. ఒక ఆశ్రమం దగ్గిర మునులు హోమం చేస్తున్నారు. మరొక చోట వేదఘోష వినిపిస్తున్నది. ఒకచోట కందమూల ఫలాలు గుట్టగా పోగు వేసి ఉన్నాయి.

ధర్మరాజు తన వెంట హస్తినాపురం నుంచి తెచ్చిన బంగారు పాత్రలూ, రాగి పాత్రలూ, చర్మాలూ, కంబళ్ళూ మొదలైనవి అక్కడి వారికి పంచి పెట్టాడు. తరవాత ఆయన ఆహ్నికాలు ముగించుకుని ధృతరాష్ట్రుడూ, గాంధారీ ఉన్న చోటికి వచ్చి కూర్చున్నాడు. వారికి అంత దూరంలో కుంతి కూర్చున్నది. ధర్మరాజు సమీపంలోనే మిగిలిన పాండవులు కూడా వచ్చి కూర్చున్నారు.

ఇంతలో అక్కడికి కురుక్షేత్రంలో ఉండే శతయూపుడు మొదలైనవారు వచ్చి చేరారు. ఆ సమయంలో తన శిష్యగణంతో సహా వ్యాసుడు వచ్చాడు. అందరూ ఆయనకు ఎదురు వెళ్ళి తీసుకువచ్చారు. దర్భాసనం పైన పరిచిన జింక చర్మం పైన కూర్చుని వ్యాసుడు ధృతరాష్ట్రుణ్ణి కుశల ప్రశ్నలు చేశాడు. తరవాత విదురుడి మాట ఎత్తి, ఆయన మాండవ్యుడి శాపం వల్ల మానవ జన్మ ఎత్తిన యముడనీ, తన యోగబలం చేత ధర్మరాజులో ఐక్యమయాడనీ,

అట్ట చివరి బొమ్మ



ఇప్పుడు ధర్మరాజే విదురుడనీ చెప్పాడు. అనంతరం వ్యాసుడు ధృతరాష్ట్రుడితో, "నాయనా, నీ సంశయాలన్నీ తీర్చటానికి వచ్చాను. నీకేమి కావాలో అడుగు. ఏమి అడుగుతావు? దేన్ని తెలుసుకో గోరుతావు? ఏమి చూడ గోరుతావు? చెప్పు," అన్నాడు.

వ్యాసు డిలా అడగగానే, కళ్ళకు గంతలు కట్టుకుని ఉన్న గాంధారి తడువుకుంటూ లేచి నమస్కరించి, "మహాత్మా, మా కొడుకులు పోయి పదహారేళ్ళయింది. ఇప్పటికీ ఈయన పుత్రశోకం పోలేదు. లోకాంతరాలలో ఉన్న ఆ కొడుకులను చూప గలిగితే చూపండి. ఇదుగో ద్రౌపదీ, తన కొడుకులను, జ్ఞాతులనూ పోగొట్టుకుని వారి కోసం దుఃఖిస్తున్నది. సుభద్ర అభిమన్యుడి కొరకు దుఃఖిస్తున్నది. ఇది భూరిశ్రవుడి భార్య, ఒక్కసారిగా మామనూ, భర్తనూ, కొడుకునూ పోగొట్టుకున్నది. మా కోడళ్ళు నూరుగురి మాట చెప్పనే అవసరం లేదు," అన్నది.

గాంధారి ఈ మాట లంటూంటే కుంతి కర్ణుణ్ణి జ్ఞాపకం తెచ్చుకుని కన్నీరు కార్చింది. వ్యాసు డామె దుఃఖం గమనించి, "దేవీ, నీ మనసులో ఏదో ఉన్నట్టుంది, చెప్పు," అన్నాడు.

అప్పుడు కుంతి కర్ణుడి జనన వృత్తాంతం, అందరూ వింటూండగా, వ్యాసుడికి ఈ విధంగా చెప్పింది: "ఒకప్పుడు దూర్వాసుడు మా తండ్రి యింటికి భిక్షకై వచ్చాడు. ఆయన ముక్కోపి. ఆయన కోపాన్ని సహించి ఆయన మనస్సుకు సంతోషం కలిగించేటట్టుగా ప్రవర్తించాను. అందు కాయన సంతోషించి, నేను పిలిస్తే ఏ దేవత అయినా వచ్చేలాగా వరం ఇచ్చాడు. ఆ వరం నన్ను ఆశ్చర్యపరచటమేగాక, మరచి పోదామన్నా మరుపు రాకుండా మనస్సులో మెదిలింది. ఒకనాడు

మిద్దె పైన కూర్చుని ఉదయిస్తున్న సూర్యుణ్ణి చూశాను. నా వరం జ్ఞాపకం వచ్చి, ఆ సూర్యుడి పై మనస్సు పోగా, ఆయనను రమ్మని పిలిచాను. ఆకాశంలో ఉన్న తన శరీరం ఆకాశంలో ఉండగానే సూర్యుడు మరొక శరీరంతో నన్ను సమీపించి, నన్ను వరం కోరుకొమ్మన్నాడు. నేను బెదిరిపోయి ఆయనను వెళ్ళి పొమ్మన్నాను. అనవసరంగా పిలిచి నందుకు ఆయన నన్నూ, నాకు వర మిచ్చిన దూర్వాసుణ్ణీ శపిస్తానన్నాడు. చేసేది లేక ఆయన వంటి కొడుకు నిమ్మని కోరాను. ఆయన తన తేజస్సును నాలో ప్రవేశ పెట్టి వెళ్ళిపోయాడు. ఈ సంగతి నా తండ్రికి తెలియకుండా నేను ఇంటి లోపలనే ఉండి, రహస్యంగా కర్ణుణ్ణి కని నీటిలో వదిలి పెట్టేశాను. పాపమో, పుణ్యమో, జరిగిన సంగతి ఇది. నాకా కర్ణుణ్ణి చూడాలని ఉన్నది."



"ఇందులో నీ దోషమేమీ లేదు. దేవతల నిర్ణయానికి అడ్డేమున్నది?" అని వ్యాసుడు ఇంకా ఇలా అన్నాడు: "గాంధారీ, నీ కొడుకులూ, సోదరులూ కనిపిస్తారు. కుంతికి కర్ణుడూ, సుభద్రకు అభిమన్యుడూ, ద్రౌపదికి ఆమె తండ్రీ, అన్నలూ, కొడుకులూ కనిపిస్తారు. అందరినీ మీకు చూపించాలని అదివరకే నిర్ణయించాను. ఎవరెవరు యుద్ధంలో చనిపోయారో వారందరూ దైవ నిర్ణయం చేత మనుష్యులుగా పుట్టిన దేవతలు. వారు తమ పని తీరగానే దేవ లోకాలకు తిరిగి వెళ్ళిపోయారు. మీరందరూ భాగీరథీ నదికి వెళ్ళండి. యుద్ధంలో చనిపోయిన యోధు లందరూ అక్కడ మీకు కనిపిస్తారు."

అక్కడ ఉన్న వారందరూ గంగానదికి కోలాహలంగా బయలుదేరారు. గంగా తీరాన వారు మంచి చోటు చూసుకుని, అక్కడే విశ్రమించి, పగలు ఎప్పుడు

21

పోతుందా, రాత్రి వచ్చి మృతు లందరూ ఎప్పుడు కనిపిస్తారా అని ఆత్రంతో ఎదురు చూడసాగారు.

చివరకు సూర్యుడస్తమించాడు. అందరూ స్నానాలు చేసి నిశాకృత్యాలు నిర్వర్తించారు. తరవాత వారు వ్యాసుడు ఏకాగ్రచిత్తుడై కూర్చుని ఉన్న చోటికి వెళ్ళి ఆయన చుట్టూ కూర్చున్నారు. అప్పుడు వ్యాసుడు యుద్ధంలో చనిపోయిన వారి నందరినీ రమ్మని పిలిచాడు. వెంటనే నదీ జలంలో కల్లోలం వినిపించింది. కౌరవ పాండవ సేన లన్నీ ఒక పక్కగా కని పించాయి. భీష్మ ద్రోణులు మొదలైనవారు వేల కొద్ది సైనికులను వెంట బెట్టుకుని నీటిలో నుంచి వెడలి వచ్చారు. విరాటుడూ, ద్రుపదుడూ, ఉపపాండవులూ, అభిమన్యుడూ, ఘటోత్కచుడూ, కర్ణుడూ, దుర్యోధనుడూ, శకునీ, దుశ్శాసనుడు మొదలైన గాంధారి కొడుకులూ, భగదత్తుడూ, భూరిశ్రవుడూ, శలుడూ, శల్యుడూ, ధృష్టద్యుమ్నుడూ, శిఖండీ, బాహ్లిక సోమదత్తులూ—అందరూ ప్రకాశమానమైన దేహాలతో, తాము చనిపోయే టప్పుడు ఏయే వేషంలో ఉన్నారో, అవే వేషాలతో, అవే ఆయుధాలూ ధ్వజాలూ కలిగి కనిపించారు. వారిలో వైరమూ, క్రోధమదమత్సరాలూ లేవు.

వ్యాసుడు ధృతరాష్ట్రుడికి దివ్యదృష్టి ఇచ్చాడు. గాంధారీ ధృతరాష్ట్రులు చని పోయిన వారందరినీ తిరిగి చూడగలిగారు. ఈ అనుభవం అందరినీ ఆశ్చర్యంలో ముంచింది. వ్యాసుడి తపశ్శక్తి చేత బతికి వచ్చిన మృతయోధులు సజీవులై ఉన్న తమ తల్లిదండ్రులనూ, భార్యలనూ, అన్న లనూ, తమ్ములనూ కలుసుకున్నారు, వారితో స్నేహపూర్వకంగా వర్తించారు; మాట్లాడారు, ఆలింగనం చేసుకున్నారు, ఆనందం కలిగించారు. ఎవరి మనస్సు లోనూ శోకమన్నది లేదు. ఆ రాత్రి అక్కడ అందరికీ పరమానందంగా గడిచింది.






30

[పులుగురాయుడి రెక్కల మనుషులకు కేశవుడూ, అతడి అనుచరులు దొరికిపోయారు. కాని, ఆ రాత్రి కేశవుడూ వాళ్ళు వున్న గుడారంలోకి, బిడాలి శ్వానకర్ణి ముఠాల అడవి మనుష లిద్దరు ప్రవేశించారు. గుడారం ముందు కావలి వున్న జిత, శక్తివర్మలు వాళ్ళను గుర్తించి కత్తులు దూసి, "అగండి!" అంటూ మీదికి వెళ్ళారు. తరవాత–]

శక్తివర్మ కత్తి దూసి ముందుకు వెళ్ళటం చూస్తూనే జితవర్మ కూడా కత్తి తీసుకుని అడవిమనుషుల దారిని అడ్డగించాడు. కాని, అడవిమనుషు లిద్దరూ వాళ్ళను తమ చేతులతోనే పక్కకు నెట్టుతూ, "పెద్దగా గోల చేయకండి. పులుగురాయుడు ఈ ముగ్గురు దుర్మార్గుల్ని రహస్యంగా తన వద్దకు తీసుకు రమ్మన్నాడు. ఈ సంగతి పక్క గుడారంలో వున్న బ్రహ్మదండి మాంత్రికుడికీ, స్థూలకాయుడికీ తెలియ కూడదు," అన్నారు.

ఆ మాటలతో జిత, శక్తివర్మలు ముఖ ముఖాలు చూసుకున్నారు. వాళ్ళిద్దరికీ అడవిమనుషుల ప్రవర్తన ఆశ్చర్యం కలిగించింది. శక్తివర్మ కత్తి వరలో పెట్టబోయిన వాడల్లా ఆగి, చిన్న గొంతుతో, "పులుగు రాయుడు ఈ ముగ్గురు హంతకుల్ని తన దగ్గిరికి తీసుకు రమ్మని మిమ్మల్ని పంపితే,



తీసుకుపోండి, మా అభ్యంతరం ఏమీలేదు. కాని, మీ ముఖ కవళికలు చూస్తూంటే, మీరు రెక్కల మనుషుల జాతి వాళ్ళలా లేరు. దానికేమంటారు?" అన్నాడు.

శక్తివర్మ యిలా అనగానే అడవి మనుషుల్లో ఒకడు నవ్వి, "ఒక పని కలిగి, మేం కావాలనే అడవిమనుషుల తలలు తగిలించుకున్నాం. ఛీ, దారి తొలగండి! మీ యిద్దరూ పరమ శుంఠల్లా వున్నారు," అన్నాడు ముందుకు పోబోతూ.

జితవర్మ తోక తొక్కిన పాములా ఎగిరి పడి, కత్తితో అడవిమనిషి మీదికి దూక బోయాడు. అంతలో కేశవుడు అతడి కాళ్ళు రెండూ పట్టుకుని వెనక్కు గుంజటంతో ముందుకు బోర్లా పడిపోయాడు. మరు క్షణంలో కోయగోమాంగ్, శక్తివర్మను పట్టుకుని ముందుకు పడదోశాడు.

జయమల్లు ఒక తాడుతో వాళ్ళిద్దర్నీ సమీపించి, "కిక్కురుమన్నారో, మీ యిద్దరి ప్రాణాలూ నిలువునా తీసేస్తాం. చచ్చినట్టు పడివుండండి," అంటూ హెచ్చరించి, తాడుతో యిద్దరి చేతులూ కాళ్ళూ కలియ కట్టాడు. అంతలో పక్కన వున్న గుడారంలో నుంచి బ్రహ్మదండి మాంత్రికుడి గొంతు వినబడింది.

"ఇక్కడ జరిగిన గొడవేదో బ్రహ్మదండి పశికట్టినట్టుంది. ఇక మనం పారిపోవటమే క్షేమం," అంటూ జయమల్లు గుడారంలో కనిపించిన ఆయుధాలు తీసుకున్నాడు.

ఆ సరికి బ్రహ్మదండీ, స్థూలకాయుడూ కూడా పెద్దగా గావుకేకలు ప్రారంభించారు: "ఆ దుర్మార్గులు ముగ్గురూ జిత, శక్తి వర్మలను చంపి పారిపో చూస్తున్నారు. ఓ పులుగురాయా! రండి, గుడారాన్ని చుట్టుముట్టండి."

ఆ కేకలు వింటూనే జయమల్లు గుడారం ద్వారం దగ్గిర ఆగి, అడవిమనుషులతో, "మీ యిద్దరూ లోపలికి రావటం చూస్తూనే

మీ రెవరైందీ పోల్చుకున్నాం. లోగడ మిమ్మల్ని బిడాలి, శ్వానకర్ణి వెంట చూశాం. మీ ముఠాల వాళ్ళు పెద్ద బలగంతో యిక్కడికి దాడి వస్తున్నారా?'' అని అడిగాడు.

''అలాంటిదేమీ లేదు. మీ రెలా వున్నారో చూసి రమ్మని మా నాయకులు మమ్మల్ని పంపారు,'' అన్నాడొక అడవిమనిషి.

కేశవుడు గుడారం నుంచి బయటికి వెళ్లి, బ్రహ్మదండి మాంత్రికుడున్న చోటు కేసి ఓమారు చూసి, జయమల్లుతో ఏదో చెప్పబోయేంతలో, స్థూలకాయుడు కొరడా ఝుళిపిస్తూ అటుకేసి రాసాగాడు. అది గమనిస్తూనే కోయగోమాంగ్ కత్తి దూసి అతడి మీదికి ఉరకబోయేసరికి, వాడు పెద్దగా బొబ్బలు పెడుతూ వెనుదిరిగి, ''ఆ క్రూరులు ముగ్గురికీ తోడుగా మరిద్దరు రెక్కల మనుషులు చేరారు. పులుగురాయుడి ముఠాలోనే ముసలం పుట్టింది. స్వామి ద్రోహం, పులుగురాయా, స్వామి ద్రోహం!'' అంటూ పరిగెత్తాడు.

జయమల్లు చుట్టూ ఓమారు కలయ చూశాడు. ప్రతి గుడారం ముందూ రెక్కల మనుషులు గుంపులుగా చేరుతున్నారు. కొందరు, ''మోసం, స్వామి ద్రోహం!'' అంటూ అటూ యిటూ పరిగెత్తుతూ, ఎదురైన వాళ్ళకు ఏమో చెపుతున్నారు.





"కేశవా, గోమాంగ్! మనం పారిపోయేందుకు ఒకే ఒక ఉపాయం నాకు తోస్తున్నది. ఈ సరికే మన శత్రువులందరికీ, మనం గుడారంలో నుంచి తప్పించుకు బయట పడినట్టు తెలిసిపోయింది. వాళ్ళు క్షణాల మీద మనను పట్టుకునేందుకు యిక్కడికి వస్తారు. మనం ఎక్కడ వున్నదీ, ఎటు పారిపోతున్నదీ వాళ్ళకు తెలియకుండా తికమక పెట్టేందుకు ఒకటి చేద్దాం. ఆ వెలుగుతున్న కాగడాలు తీసుకుని, సాధ్యమైనన్ని గుడారాలకు నిప్పు పెడదాం. అప్పుడు బయలుదేరే గందరగోళంలో మనం పారిపోవచ్చు," అన్నాడు జయమల్లు.

జయమల్లు మాట ముగించే లోపలే కేశవుడూ, గోమాంగ్, అడవి మనుషులిద్దరూ భగభగ మండే కాగడాలు తీసుకుని, "మోసం, స్వామి ద్రోహం!" అని అరుస్తూ, అందుబాటులో వున్న గుడారాలన్నిటికీ నిప్పు పెట్టారు. క్షణాల మీద అవి అంటుకుని భుగభుగ మంటూ మంటలు లేచినై.

బ్రహ్మదండి మాంత్రికుడూ, స్థూలకాయుడూ ఆ మంటలు చూస్తూనే తారెత్తిపోయారు. బ్రహ్మదండి మంత్రదండాన్ని పైకెత్తి, "హాఁ కాలభైరవా! నాకు అగ్నిస్నానం రాసి పెట్టావా? నీ భక్తుణ్ణి పరీక్షిస్తున్నావా?" అంటూ మంటలను తప్పుకుని పరిగెత్తుతూ, స్థూలకాయుడితో, "వీరకంఠీరవా! నీ ప్రతాపం చూపటానికి యిదే అదను. ఆ దుర్మార్గులు ఎటు పారిపోతున్నారో కనిపెట్టి వుండు. నేను ఆ పిట్టతల వెధవను నిద్ర లేపుతాను," అని చెప్పి, పులుగురాయుడు వుండే గుడారాని కేసి దౌడుతీశాడు.

బ్రహ్మదండి హడావిడిగా తన కేసి పరిగెత్తి రావటం చూస్తూనే, పులుగురాయుడు పెద్దగా నవ్వి, "ఏం, మాంత్రికా! ఒళ్ళు పై తెలియకుండా డేగలా ఎగిరి వస్తున్నావ్, ఏమిటీ కథ?" అని అడిగాడు.



"ఏమిటీ కథ? ఏం, పులుగు ప్రభో! మనందరి కేమన్నా మతులు పోయినయ్యా? ఆ దుర్మార్గులు మన గుడారాలకు నిప్పు పెట్టి పారిపోతూంటే, మీరు నవ్వుతూ యిక్కడ కూచున్నారా? పైగా, మీ సహచరుల్లోనే కొందరు స్వామిద్రోహులై, ఆ దుర్మార్గులతో కలిసిపోయారు," అన్నాడు బ్రహ్మదండి పెద్దగా రొప్పుతూ.

"ఆ స్వామిద్రోహుల్నీ, ఆ పాపాత్ములు ముగ్గుర్నీ వలవేసి కొంగల్ని పట్టినట్టుగా పట్టి తెచ్చేందుకు నా అనుచరుల్ని ఎప్పుడో పంపాను. నువ్వేమీ హడావిడి పడక సావధానంగా కూచో. నీ అంగరక్షకులు జిత, శక్తివర్మ లెక్కడ? ఆ ఎనుబోతు బానిసల యజమాని ఏమయ్యాడు? వాళ్ళూ ఆ దుర్మార్గులతో కలిసి పారిపోయే ప్రయత్నంలో లేరుకదా?" అన్నాడు పులుగు రాయుడు, బ్రహ్మదండి మాంత్రికుడి కేసి గుచ్చి గుచ్చి చూస్తూ.

బ్రహ్మదండి ఆ ప్రశ్నతో గతుక్కుమని, "అలాంటిదేమీ జరగదు, పులుగు దొరా! వాళ్ళూ నీ అనుచరుల వెంట ఆ ద్రోహుల్ని పట్టి తెచ్చేందుకు వెళ్ళివుంటారు," అన్నాడు.

అంతలో నలుగురైదుగురు రెక్కల మనుషులు అక్కడికి పరిగెత్తుకుంటూ



వచ్చారు. వాళ్ళను చూస్తూనే, పులుగు రాయుడు, "ఆ ముగ్గురూ దొరికారా? స్వామిద్రోహం చేసిన దుర్మార్గు లెంత మంది?" అని ప్రశ్నించాడు.

రెక్కల మనుషుల్లో ఒకడు తమ నాయకుడికి వంగి వంగి దణ్ణాలు పెట్టి, "పులుగుదొరా! వాళ్ళు మొత్తం అయిదుగురు. వాళ్ళు మన వాళ్ళల్లో కొందరిని చంపారు. మన చక్రబంధం నుంచి బయట పడి సూటిగా మొసళ్ళ మడుగు కేసి పారిపోతున్నారు," అన్నాడు.

"అలా అయితే మన పని మరీ తేలికైనట్టే. వాళ్ళు మొసళ్ళ మడుగును చుట్టి



పారిపోకుండా దారి అటకాయించండి. మడుగులో దిగి పారిపోయే ప్రయత్నం చేశారో, అందర్నీ మొసళ్ళు భక్షించి వేస్తయ్. ఒడ్డున ఆగితే, మనం వేసిన వలలో చిక్కు కుంటారు. అదీ, మన ఎత్తుగడ! అర్థమైందా? యిక వెళ్ళండి," అన్నాడు పులుగురాయుడు.

"ఆ కేశవుణ్ణి మాత్రం మొసళ్ళు తిన కుండా చూడాలి, పులుగేంద్రా! వాడు చచ్చేందుకు వీలులేదు. రాకాసిలోయలోని ధనురాసుల కన్నిటికీ వాడే వారసుడు," అంటూ బ్రహ్మదండి మాంత్రికుడు గోల ప్రారంభించాడు.

పులుగురాయుడు ఆ మాట లేవీ వినని వాడిలా లేచి నిలబడి, తన అనుచరులతో, "పదండి. వాళ్ళు మొసళ్ళ వాత బడ్డారో, మనవాళ్ళచేత చిక్కారో చూద్దాం," అంటూ బయలుదేరాడు. బ్రహ్మదండి అతణ్ణి అనుసరించాడు.

పులుగురాయుడు మొసళ్ళ మడుగు ప్రాంతం చేరేసరికి, ఆ ప్రదేశమంతా అటూ యిటూ పరిగెత్తే వాళ్ళతో, కేకలు పెట్టే వాళ్ళతో పెద్ద గొడవగా వున్నది. అతడు తన అనుచరుల్లో యిద్దరు ముగ్గుర్ని దగ్గిరకు పిలిచి, "ఏమయింది? వాళ్ళు మన వల నుంచి తప్పుకు పారిపోలేదుగదా?" అని ప్రశ్నించాడు.

"లేదు, దొరా! వాళ్ళను ఉచ్చులో బిగించేందుకు చుట్టూ కమ్ముకుంటూ వచ్చాం. వాళ్ళు మరెటు పోయేందుకూ దారిలేక, మొసళ్ళ మడుగు అంచున వున్న చెట్ల పొదల్లోకి దూరారు. ఇక మనం వాళ్ళను వెతికి, వాటి మధ్య నుంచి కుందేళ్ళను లాగినట్టు బయటికి లాగటమే మిగిలి వుంది," అన్నాడొకడు.

"భేష్, మహ బావుంది. ఆ పని కాస్తా అయిందని పించండి," అంటూ పులుగు రాయుడు ఎగిరి ఒక చెట్టు మోడు మీద నిల

బడ్డాడు. అతడి అనుచరులు కాగడాలతో పొదలన్నీ వెతుకుతూ ముందుకు కదిలారు.

అదంతా చూస్తున్న బ్రహ్మదండికి, కేశవుడు దుస్సాహసంతో మొసళ్ళ మడుగులో దూకి పారిపోయే ప్రయత్నం చేస్తాడేమో అనిపించింది. ఆ వెంటనే అతడు పెద్దగా గొంతెత్తి, "వత్సా, కేశవా! నీకొచ్చిన ప్రాణ భయం ఏమీలేదు. నీ వెంట వున్న ఆ ద్రోహుల్ని వదిలి, యిటు వచ్చెయ్యి. దయామయుడైన పులుగు రాజేంద్రుడు నిన్ను తప్పక క్షమిస్తాడు," అని కేకపెట్టాడు.

బ్రహ్మదండి పెట్టిన కేకకు జవాబుగా అన్ని వైపుల నుంచీ, "బిడాలికీ జై! శ్వాన కర్ణికీ జై!" అన్న భీకరమైన నినాదాలు మార్మోగినై. ఆ వెంటనే పొడవైన ఈటెలు బయ్ఁ మంటూ వచ్చి రెక్కల మనుషుల మీద పడసాగినై.

పులుగురాయుడు మోడు మీది నుంచి కిందికి దూకుతూ, "ఆ అడవిమనుషులు మన చక్రబంధానికి చుట్టూ చక్రబంధం బిగించారు. లాభం లేదు, పరిగెత్తండి, ఆకాశంలోకి గరుడపక్షుల్లా లేవండి," అంటూ వెనుదిరిగి కాలి బలం కొద్దీ పరిగెత్తసాగాడు. బ్రహ్మదండి కూడా అతడి వెనక పరిగెత్తుతూ, "జితా, శక్తీ! ఎక్కడ?" అని అరవసాగాడు.



రెక్కలమనుషుల గుడారాలు నిప్పంటుకుని మండిపోవటం చూసిన బిడాలీ, శ్వానకర్ణీ, యిదే మంచి తరుణం అనుకుని, తమ మురావాళ్ళతో వచ్చి రెక్కల మనుషుల మీద పడ్డారు. మొదట విసిరిన ఈటె దెబ్బలకే హడలుకుని రెక్కల మనుషులు పారిపోయే ప్రయత్నం చేయటంతో వాళ్ళకు ఎక్కడలేని ధైర్యం కలిగింది. కాని, వాళ్లకు కేశవుడూ అతడి అనుచరు లెక్కడ వున్నదీ సూచనమాత్రంగానైనా తెలియలేదు. ఆ కారణం వల్ల తాము విసిరే ఈటెలు ఒక వేళ వాళ్ళకు తగిలినా తగలవచ్చునన్న అనుమానం శ్వానకర్ణికీ, బిడాలికీ కలిగింది. ఆ వెంటనే వాళ్ళు తమ అనుచరులకు ఈటెలు విసర వద్దని ఆజ్ఞాపించి, గొంతులెత్తి, "కేశవా, జయమల్లూ! మీ రెక్కడ వున్నారు?" అంటూ కేకలు వేశారు.

బిడాలీ, శ్వానకర్ణీ పెట్టిన కేకలు, మొసళ్ళ మడుగు అంచున గల పొదల్లో దాగివున్న కేశవుడి అనుచరులకూ, వారి వెంట వున్న అడవిమనుషులకూ వినబడినై. కాని, వాళ్ళు జవాబిచ్చే లోపలే కొందరు రెక్కల మనుషులు అటుగా వచ్చి, వాళ్ళ మీద కలియబడ్డారు.

కేశవుడూ వాళ్ళకు తమ కత్తులు ఉపయోగించే అవకాశం కలగలేదు. ఒక వైపున మొసళ్ళతో నిండి వున్న మడుగూ, రెండవ వైపున చెట్ల పొదలూ—ఆ పరిస్థితిలో వాళ్ళు అన్నిటికీ తెగించి, రెక్కల మనుషుల మీద ముష్టా ముష్టి యుద్ధానికి దిగారు.

ఈ పోరాటంలో బలంగా దెబ్బలు తిన్న వాళ్ళూ, కాళ్ళు జారిన వాళ్ళూ మడుగులో పడసాగారు. కేశవుడూ, గోమాంగ్ కూడా రెండుసార్లు మడుగులో పడి, తిరిగి క్షణాల మీద ఒడ్డు చేరి, రెక్కల మనుషుల్ని అందులోకి నెట్టసాగారు. దూరంగా బిడాలీ, శ్వానకర్ణీ పెట్టే కేకలు వాళ్ళకు వినబడుతూనే వున్నవి. —(ఇంకా వుంది)





చందమామ మందహాసం

3

సమందల్ భటుల నుంచి తప్పించుకుని బయటికి పారిపోయి వచ్చిన సాలిహ్ బయట కనిపించిన దృశ్యం చూసి ఆశ్చర్యచకితుడై నిలబడిపోయాడు. సమందల్ రాజభవన ద్వారం వెలపల వెయ్యి మంది యోధులు సముద్రపు గుర్రాల మీద ఎక్కి, ఆపాద మస్తకం ఉక్కు కవచాలు ధరించి, సాయుధులై సోల్పులు తీరి నిలబడి ఉన్నారు. వారందరూ అతని పక్షం వారే. తన కొడుక్కు అపాయం శంకించి సాలిహ్ తల్లి అతని వెనకనే ఆ యోధులను ఆయత్త పరిచి పంపింది.

తనను కాపాడ వచ్చిన యోధులకు సాలిహ్ పరిస్థితి అంతా రెండు మాటల్లో చెప్పేసి, "లోపలికి పోయి ఆ నీచుడి అంతు తేల్చండి!" అని ఆజ్ఞాపించాడు. వెంటనే యోధులు గుర్రాల పైనుంచి దూకి, కత్తులు దూసి, సాలిహ్ వెనకగా రాజభవనంలోకి జొరబడ్డారు.

కాలమేఘాలలాగా ఇంత బలం తన పైకి వస్తుంటే సమందల్ రాజు కొంచెమైనా జంకక, తన రక్షకభటులతో, "ఈ మురికి వెధవనూ, వీడి వెంటవున్న మందనూ చీల్చి చెండాడండి! తలలు దొర్లిపడాలి!" అని ఆజ్ఞాపించాడు.

"సమందల్‌కు జై!" "సాలిహ్‌కు జై!" అన్న నినాదాలు మార్మోగాయి. భయంకరమైన దొమ్మియుద్ధం జరిగింది. సాలిహ్ సైనికులవి రాతిగుండెలు. వారు చూపిన పరాక్రమం ముందు కొండలైనా నిలవలేవు. వారి ఈటెలూ, ఖడ్గాలూ సమందల్ భటులను సునాయాసంగా గుజ్జూనజ్జూ చేసేశాయి.

సి. మాధవరావు



సమందల్ సింహాసనం చుట్టూ పీనుగుల కుప్పలు తయారయాయి.

సమందల్ ఆగ్రహావేశంతో నురుగులు కక్కుతూ సాలిహ్ పైకి ఉరికాడు. సాలిహ్ అతన్ని తన ఈటెతో ఆపి, "విశ్వాసం లేని పశువా! నీకు మూడింది," అంటూ దారుణంగా ఒక్క దెబ్బ కొట్టేసరికి సమందల్ విరుచుకు పడిపోయాడు. సాలిహ్ అతన్ని కదల కుండా పట్టుకుని ఉండగా, అతని భటులు సమందల్‌ను బంధించి, అతన్ని పెడరెక్కలు విరిచి కట్టారు.

రాజసౌధంలో యుద్ధ కోలాహలం ఆరంభం కాగానే భయపడిపోయి, రాజకుమార్తె జహ్నారా ఒక చెలికత్తెను వెంట బెట్టుకుని సముద్రం అడుగున చాలా దూరం వెళ్ళి, నిర్జనమైన లంకను ఒక దాన్ని చేరుకుని, అక్కడ నీటిపైకి వచ్చింది. అక్కడ దట్టమైన ఆకు గుబుర్లు గల చెట్లున్నాయి.

ఆత్మరక్షణ కోసం జహ్నారా ఒక చెట్టు ఎక్కి కొమ్మలలో దాక్కున్నది. ఆమె చెలికత్తె మరొక చెట్టు ఎక్కింది.

జహ్నారాకు జరిగిన అనుభవం లాటిదే మేనమామ ఇంటి వద్ద బద్ర్ బసీంకు కూడా జరిగింది. ఉభయ పక్షాల యోధులూ యుద్ధానికి తలపడగానే, సాలిహ్ వెంట కానుకలు మోసుకు వెళ్ళిన బానిసలు ఒక్క పరుగున తిరిగి వెళ్ళి సాలిహ్ తల్లితో జరిగిన సంగతి చెప్పారు. ఈ దారుణ పరిణామానికి తానే కారణ మనుకుని బద్ర్ బసీం చాలా కలవర పడ్డాడు. తన అమ్మమ్మ ఎదట పడటానికి కూడా అతనికి మొహం చెల్లలేదు. సాలిహ్‌కు అపాయం కలిగే పక్షంలో ఆ బాధ్యతను ఆమె తనపై వేస్తుందని భయపడ్డాడు. అందుచేత ఆమె బానిసలతో మాట్లాడుతున్న సమయంలో అతను అక్కడినుంచి బయలుదేరి నీటి పైకి వచ్చేశాడు. ఇంటికి వెళ్ళి తల్లిని కలుసుకుందా

మని అతని ఉద్దేశం. అయితే సముద్రం మీద అతనికి సరిగా దారి తెలియక తాను కూడా ఈ నిర్జనమైన లంకనే చేరుకున్నాడు.

అతను చాలా దూరం వచ్చి అలిసి పోయి ఉండటాన లంకను చేరుతూనే ఒక చెట్టు కింద నడుము వాల్చాడు. ఆ చెట్టు కొమ్మలలోనే తాను ఇంతగా ప్రేమించి ప్రయాస పడుతున్న జహ్నారా సుందరి ఉన్న దని అతనికి తెలియదు. ఇలాటి సన్ని వేశాలను విధి కలిగించినంత సులువుగా మానవులు కలిగించలేరు. అతను చెయ్యి మడిచి తలకింద పెట్టుకుని పైకి చూసేసరికి చెట్టులో చందమామ ఉన్నట్టు ఒక్క క్షణం పాటు భ్రమ కలిగింది. అది చందమామ కాదనీ ఒక స్త్రీ ముఖమనీ గ్రహించి అతను మరింత ఆశ్చర్యపడ్డాడు. ఎందుకంటే తన మామ వర్ణించిన జహ్నారా లక్షణాలు ఈ ముఖంలో కానవచ్చాయి. ఆమె యుద్ధా నికి భయపడి పారిపోయి వచ్చి ఇక్కడ దాక్కుని ఉండవచ్చునని అతనికి తట్టింది.

ఏమయినా నిజం తెలుసుకుందా మను కుని అతను లేచి నిలబడి, పైకి చూస్తూ, "అమ్మాయీ, నీ వెవరు? ఈ లంకలో ఈ చెట్టు మీద ఏం చేస్తున్నావు?" అని అడిగాడు.



"నేను సమందల్ రాజకుమార్తెను. నా పేరు జహ్నారా. శత్రువులకు దొరుకుతా నన్న భయంతో నా తండ్రినీ, దేశాన్నీ విడిచి పెట్టి పారిపోయి వచ్చాను. ఈపాటికి పాపిష్టి సాలిహ్ నా తండ్రిని బందీని చేసి, ఆయన భటుల నందరినీ హతమార్చి, నా కోసం వెతుకుతూ ఉంటాడు. అయ్యో, ఎంత కష్టం! నా తండ్రి కెలాటి దుస్థితి! అయ్యో!" అని చెట్టు మీద ఉన్న జహ్నారా వాపోయింది.

దుఃఖవివశురాలైన ఆమె కళ్ళ నుంచి కన్నీటి బిందువులు జలజలా రాలి బద్ బసీం పైన పడ్డాయి.

అతను తన కల నిజమైనంతగా ఆనందం పొందుతూ, "ప్రియురాలా, నా స్వప్న సుందరీ! దిగి రా! నేనే బద్‌బసీం రాజును. సాలిహ్ మేనల్లుణ్ణి. గుల్నార్ కొడుకును. నీ అందం నన్ను దహింపచేస్తున్నది. కిందికి దిగి రా!" అని ఆమెను వేడుకున్నాడు.

ఆమె చెట్టుకొమ్మల మధ్యనుంచి మరి కొంచెం ముందుకు వంగి, "ఆహా, అల్లా కటాక్షం! నీవేనా నవమోహనుడైన బద్‌బసీం, సాలిహ్ మేనల్లుడు, గుల్నార్ కొడుకు? నిన్ను నా తండ్రి నిరాకరించాడంటే ఎంత మూర్ఖుడై ఉండాలి? నీ కన్న నాకు మంచి భర్త దొరుకుతాడని ఎలా అనుకున్నాడు? నేను నిన్ను ఎంతగా ప్రేమిస్తున్నానో చెప్పలేను. మా తండ్రి దుందుడుకు ప్రవర్తనకు నాపై ఆగ్రహించవద్దు! నిన్ను చూసిన క్షణం నుంచీ ప్రేమతో నా గుండె మండిపోతున్నది," అంటూ ఆమె చెట్లకొమ్మల మీది నుంచి కిందికి జారింది.

బద్‌బసీమ్ ఆమెను ఆలింగనం చేసుకోబోయాడు. కాని జహ్నారా ఆకస్మికంగా అతన్ని చేత్తో తోసి, "ఓ భూజీవీ, నీ మానవాకారం వదిలిపెట్టి, ఎర్ర ముక్కూ, ఎర్ర పాదాలూ గల పెద్ద, తెల్లని పక్షివైపోవుదువు



గాక!" అన్నది. ఆమె ప్రవర్తనకు విస్మయం చెంది చూస్తున్న బద్రబసీం అలాగే తెల్లని పెద్ద పక్షిగా మారిపోయాడు. అతని పాదాలూ, ముక్కూ ఎర్రగా ఉన్నాయి. రెక్కలు కూడా ఉన్నాయి గాని, అవి ఎగరటానికి ఉపయోగపడవు. అతని కంట అశ్రువులు రాలాయి.

జహ్నారా మటుకు అతని విచారాన్ని లక్ష్యపెట్టక తన చెలికత్తెను పిలిచి, "నా తండ్రికి బద్ధశత్రువైన ఆ నీచుడు సాలిహ్‌కు ఈ పక్షి మేనల్లుడు. వీణ్ణి తీసుకు పోయి ఎడారిదీవి పై వదిలిపెట్టు; ఆకలికీ, దాహానికీ మాడి చస్తాడు," అన్నది.

జహ్నారా అతన్ని పక్షిని చెయ్యటానికే ప్రేమించినట్టు నాటకమాడి అతన్ని సమీపించింది. తన తండ్రి పక్షాన పగ తీర గలందులకే ఆమె అతన్ని పక్షిని చేసింది. కాని ఆమె ఈ పనికి తరవాత పశ్చాత్తాప పడవచ్చునని ఆమె చెలికత్తెకు అనుమానం కలిగింది. ఎందుకంటే రాజకుమార్తెకు ఈ ఆగ్రహం ఎంత సేపుంటుందో తెలియదు. అందుచేత చెలికత్తె ఆ పక్షిని ఎడారిదీవి పైన కాక మరెక్కడైనా వదిలిపెట్టి, పైభారం దేవుడిపై వేయ నిశ్చయించింది. రాజకుమార్తె తన మనసు మారినాక, "నేను చెయ్యమంటే మాత్రం ఇంత





దారుణమైన పని వెనకా ముందూ చూడ కుండా చేస్తావా ?" అని తనపైన విరుచుకు పడవచ్చు. అందుచేత ఆమె ఆ పక్షిని తీసుకువెళ్ళి, సస్యశ్యామలమైన దీవిలో, ఫలవృక్షాలూ, జలప్రవాహాలూ గల చోట వదిలిపెట్టింది.

అక్కడ సాలిహ్ సమందల్ రాజును రాజభవనంలోనే ఒక గదిలో బందీగా ఉంచి, అతని స్థానంలో తానే రాజునని ప్రకటించుకున్నాడు. రాజకుమార్తె జహ్నారా కోసం అంతటా గాలింపజేశాడు గాని, ఆమె జాడ తెలియలేదు. ఆమె ఎక్కడా లేదని నిర్ధారణ చేసుకుని అతను తన తల్లిని చూడబోయి, ఆమెతో జరిగినదంతా చెప్పాడు. అతను తన మేనల్లు డెక్కడ అని అడిగితే, "ఆడపిల్లలతో షికారు వెళ్ళి నట్టున్నాడు," అని తల్లి అన్నది. కొంత సేపటికి ఆడపిల్లలు ఇంటికి వచ్చారు గాని, వారి వెంట బద్రబసీం లేడు. అతనేమయి నదీ వారికి అసలే తెలియదు. మనుషులను పంపి అంతటా వెతికించారు, కాని అతని జాడ లేదు. అందరూ విచార సముద్రంలో మునిగిపోయారు. "నీ కొడుకు కనిపించటం లేదు," అని సాలిహ్ తన చెల్లెలైన గుల్నార్‌కు కబురు చేశాడు.

ఈ వార్త వింటూనే గుల్నార్ సముద్రం లోకి దూకి, తన పుట్టింటికి చేరుకున్నది. ఆమెకు ఏ ఒక్క విషయమూ తెలియదు, అందుచేత ముసలావిడ తన కూతురితో జరిగినదంతా, మధ్య మధ్య నిట్టూర్పులు విడుస్తూ, చెప్పేసింది. "సమందల్ రాజును ఓడించి, ఆ రాజ్యాన్ని ఆక్రమిం చిన మీ అన్న అంతటా వెతికించాడు. నీ కొడుకు జాడ లేదు, ఆ జహ్నారా జాడ కూడా లేదు," అన్నదామె.


ఈ వార్త వినగానే గుల్నార్‌కు అంధ కారం ఆవరించినట్టూ, తన హృదయం డొల్ల అయినట్టూ అనిపించింది. రోజుల

తరబడి ఆమె తన తల్లితోబాటు శోకించింది. చివరకు ముసలావిడే గుండెనిబ్బరం తెచ్చుకుని, "ఎందుకే, అమ్మా, ఏడుస్తావు. పిల్లవాడి జాడ తెలియకపోదు, తెలిసినదాకా నీ అన్న వదిలిపెట్టడు. ఈ స్థితిలో నీవు నీ కొడుక్కు చెయ్యగలదల్లా ఏమిటంటే, ఇంటికి తిరిగిపోయి, వాడి రాజ్యానికి భంగం కలగకుండా చూసుకో. వాడు కనిపించటం లేదన్న మాట పైకి పొక్కనివ్వకు. ఆ పైన అల్లా ఉండనే ఉన్నాడు," అన్నది.

"అవునమ్మా, నేను తిరిగి వెళతాను. మీరు మాత్రం వాణ్ణి వెతికే పనిలో ఏమాత్రమూ అశ్రద్ధ చెయ్యవద్దు. వాడికేదన్నా కీడు జరిగితే నేను చస్తాను. వాడు తప్ప నాకిప్పుడు వేరే జీవితమంటూ లేదు," అన్నది గుల్నార్ తల్లితో.

"ప్రయత్నలోపం ఏమీ జరగదు. నీవు మాత్రం ధైర్యంగా ఉండు, పైకి సాధ్యమైనంత శాంతంగా కనిపించు," అని సలహా యిచ్చింది తల్లి. గుల్నారు తన బంధువులందరి వద్దా సెలవు పుచ్చుకుని ఇంటికి తిరిగి వచ్చేసింది.

ఈ లోపల జహ్నరా చెలికత్తె బద్రబసీంను ఫలవృక్షాలూ, సెలయేటి ప్రవాహాలూ గల దీవిలో దించింది. ఆమె వెళ్ళిపోయేటప్పు డతనికి దుఃఖం ఆగలేదు.




తాను పక్షి అయిపోవటం అతని కింకా ఆశ్చర్యాన్ని కలిగిస్తూనే ఉన్నది. అతను ఎగరటానికి యత్నించాడు, కాని భారమైన అతని శరీరాన్ని పైకి లేపేపాటి శక్తి రెక్కలకు లేకపోయింది. "ఎగిరి మాత్రం ఏం ప్రయోజనం? ఈ రూపంలో ఎక్కడికి వెళితే మాత్రం నన్నెవరు గుర్తిస్తారు?" అనుకున్నా డతను నిస్పృహతో.

అతను అక్కడి పళ్ళతోనూ, స్వచ్ఛమైన నీటితోనూ కడుపు నింపుకుని, రాత్రిపూట ఒక కొమ్మ మీదికి ఎగిరి ఎక్కి అక్కడ నిద్రపోయాడు. ఒకనా డతను తల వంచు

కుని ఆ దీవిపై నడుస్తూండగా, ఆ దీవికి వచ్చిన పక్షులను పట్టేవా డొకడు అతన్ని చూశాడు. ఈ వింత పక్షిని చూసి వాడికి అమిత ఆశ్చర్యం కలిగింది. ఆ తెల్లని శరీరమూ, తెలుపు మూలాన మరింత ఎర్రగా కనిపించే ముక్కూ, పాదాలూ గల పక్షిని వాడెన్నడూ చూసి ఉండలేదు. వాడు ఎంతో చాకచక్యంతో వెనకగా వచ్చి, ఒడుపుగా వలవేసి ఆ పక్షిని పట్టుకుని, దాన్ని తానుండే నగరానికి తీసుకుపోయాడు.

"ఇన్నేళ్ళుగా పక్షులు పట్టుతున్నాను గాని ఇలాటి పక్షి నెన్నడూ చూడలేదు. ఇదేదో అపూర్వమైన పక్షి. దీన్ని బజారులో అమ్మితే మామూలువాళ్ళు కొనుక్కుని, చంపి వండుకు తింటారు. దీన్ని తీసుకుపోయి రాజుగారికి కానుకగా సమర్పించుకున్నట్టయితే ఆయన ఎంతో సంతోషించి మంచి బహుమానం ముట్టజెప్పుతాడు," అని ఆలోచన చేసి పక్షులను పట్టేవాడు తాను పట్టిన పక్షిని సుల్తానుగారికి కానుకగా ఇచ్చి, పది బంగారు దీనారాలు బహుమానం పొంది తన దారిన తాను వెళ్ళాడు.

సుల్తానుగారు ఆ పక్షిని బంగారు తీగలతో అల్లిన పంజరంలో ఉంచి, తానే స్వయంగా దానికి జొన్న గింజలూ మొక్కజొన్న గింజలూ పెట్టాడు. కాని ఆ పక్షి వాటిని



ముట్టలేదు. సుల్తాను ఆశ్చర్యపడి, పక్షిని పంజరంలో నుంచి బయటికి తీసి, వివిధ మైన మాంసం ముక్కలూ, పళ్ళూ దాని ముందుంచాడు. వెంటనే ఆ పక్షి వాటిని సంతోషంతో ఆరగించ సాగింది. సుల్తానుకు చాలా ఆనందం కలిగింది. ఆయన తన బానిసను పిలిచి, "ఇక్కడ ఒక అపు రూపమైన పక్షి ఉన్నదనీ, అది పక్షులు తినే అహారం ఏదీ ముట్టదనీ మీ యజ మానురాలికి చెప్పి, పక్షిని చూడటానికి రమ్మని పిలుచుకు రా," అన్నాడు.

ఈ పిలుపు విని సుల్తాను భార్య తన భర్త వద్దకు వచ్చింది, కాని ఆమె పక్షిని చూస్తూనే ముఖం మీదికి మేలిముసుగు లాగుకుని, వెనక్కు తిరిగి చరచరా ద్వారం కేసి వెళ్ళసాగింది. ఆమె వెళ్ళిపోయే లోపల సుల్తాను పరిగెత్తి వెళ్ళి ఆమె మేలి ముసుగు లాగి ఆపి, "ఇక్కడ నేనూ, కొజ్జావాళ్ళూ, దాసీలూ తప్ప ఎవరూ లేరు గదా, ఎందుకు ముఖం కప్పేసుకున్నావు?" అని అడిగాడు.

"ఈ పక్షి నిజంగా పక్షి కాదు, మీలాటి మనిషే. షారిమాన్, గుల్నార్ల కొడుకు బద్ బసీం. ఇతని మేనమామ సాలిహ్ తన తండ్రిని ఓడించాడన్న కోపంతో సముద్ర రాజు సమందల్ కూతురు జహ్నారా





ఇతన్నిలా పక్షిగా మార్చేసింది," అన్నది సుల్తాను భార్య.

"ఈ జహ్నరా పాడుగానూ! నాకా కథంతా వివరంగా చెప్పు," అన్నాడు సుల్తాను. ఆ కాలపు గొప్ప మంత్రవేత్తలలో జమ అయిన సుల్తాను భార్య బద్‌బసీం కథ అంతా సుల్తానుకు చెప్పింది. అంతా విని సుల్తాను పక్షిని, "ఇదంతా నిజమా?" అని అడిగాడు.

పక్షి రెక్కలు కొట్టుకుంటూ తల పైకీ కిందికీ ఆడించింది.

"అలా అయితే ఇతను నరక యాతన పొందుతూ ఉండాలి. పాపం, ఇతనికి వెంటనే మంత్ర విమోచనం కలిగించు," అన్నాడు సుల్తాను తన భార్యతో.


వెంటనే రాణి గోడలో అమర్చి ఉన్న అలమారు తలుపు తెరిచి, బద్‌బసీంను అందులో ప్రవేశించమన్నది. వెంటనే పక్షి అలమారులోకి నడిచి వెళ్ళింది. దాని వెనుక ఆమె కూడా చిన్న పాత్రలో నీరు తీసుకుని లోపలికి వెళ్ళి ఏవో మంత్రాలు చదివింది. ఆ మంత్రాల ప్రభావాన పాత్రలో నీరు మసిలి తెర్ల సాగింది. ఆమె ఆ నీటిని పక్షి పై ప్రోక్షణ చేసి, "ఈ రూపం విడిచి నీ సహజమైన రూపం పొందు!" అన్నది. ఒక్కసారి పక్షి శరీరమంతా కంపించినట్టయింది, మరుక్షణం బద్‌బసీమ్ మామూలు మనిషి అయినాడు. అది చూసిన సుల్తాను ఆ యువకుడి అందానికి అచ్చెరువంది, "ఆహా, నీకు తగిన పేరు పెట్టారు!" అన్నాడు.

బద్‌బసీమ్ సుల్తానును సమీపించి, ఆయన చేతులు తీసుకుని ముద్దు పెట్టుకుని, "కలకాలం వర్ధిల్లండి!" అన్నాడు. సుల్తాను అతని తల మీద ముద్దు పెట్టుకుని, "నాయనా, నీ జీవిత కథ యావత్తూ నాకు వినిపించు," అన్నాడు. బద్‌బసీమ్ ఒక్క వివరం కూడా జారు పోనివ్వకుండా



తన జీవిత కథ అంతా ఆయనకు వినిపిం చాడు. అతని కథ అంతా విన్నాక సుల్తాను అతన్ని, "నాయనా, నా వల్ల నీకేం సహాయం కావాలి ?" అని అడిగాడు.

దానికి బద్‌బసీమ్, "నేను ఇల్లు విడిచి చాలా కాలమయింది. అందుచేత నా రాజ్యా నికి తిరిగి పోవాలి. నేను లేకపోవటం చూసి నా శత్రువులు రాజ్యం అపహరించ డానికి ఏమి పన్నాగాలు చేస్తారో తెలియదు. నా తల్లి కూడా నా కోసం చాలా దిగులు పడుతూ ఉంటుంది. అందుచేత నే నామెను చేరుకోవాలి," అన్నాడు.



సుల్తాను వెంటనే అతని కోసం ఒక ఓడ సిద్ధం చేయించి, దాని నిండా సంబా రాలు అమర్చి, బద్‌బసీమ్‌ను దాని మీద ఎక్కించి పంపాడు. కాలక్రమాన బద్ బసీమ్ స్వదేశం చేరుకుని, తన భవనానికి వెళ్ళి, తల్లి ఉండే గదిలోకి అడుగు పెట్టే సరికి, అక్కడే అతని అమ్మమ్మా, మేన మామ సాలిహ్ కూడా ఉన్నారు. వారితో బాటు సముద్రలోకంలో ఉండే స్త్రీ బంధువు లంతా కూడా వచ్చి ఉన్నారు.

బద్‌బసీమ్ చప్పున తల్లి వద్దకు పరిగెత్తి ఆమెను ఆలింగనం చేసుకున్నాడు. ఆనంద పారవశ్యంలో గుల్నార్ క్షణంపాటు మైమరచి తెప్పరిల్లి, చాలా సేపు ఆనం దాశ్రువులు రాల్చింది. చాలా సేపు ఒకరి అనుభవా లొకరు విన్న మీదట బద్ బసీమ్, "జహ్నారాను పెళ్ళాడా లన్న నా నిశ్చయం ఏమాత్రమూ మారలేదు. ఆమె నిజంగా సాటిలేనిది," అన్నాడు.

"ఇప్పు డదేమంత కష్టం కాదు. సమం దల్ రాజు మనకు ఖైదీగానే ఉన్నాడు," అని ముసలావిడ తన వారిని పంపి సమం దల్ రాజును కట్టు గొలుసులతో సహా తెప్పించింది.

బద్‌బసీమ్ ఆయన సంకెళ్ళు విప్పించి ఆయనతో మర్యాదగా, "ఇంత వరకు

మీకు కలిగిన చిక్కులకు నేనే కారణమైతే నన్ను క్షమించండి. ఇప్పుడు మధ్యవర్తు లెవరూ లేకుండా, నేనే మిమ్మల్ని నాతో సంబంధం చేసుకోమని అడుగుతున్నాను. మీ కుమార్తెను నా కిచ్చి పెళ్ళి చెయ్యండి. ఇందుకు మీరు సమ్మతించకపోతే నేను బతకను; సమ్మతిస్తే నేను మీకు ఆ జన్మ విధేయత చూపడమే గాక మీ రాజ్యం మీకు తిరిగి ఇప్పిస్తాను," అన్నాడు.

సమందల్ రాజు అతన్ని కౌగలించుకుని, "బద్రబసీమ్, నీ కన్న మంచి భర్త దానికి దొరకడు. నేను చెబితే అది తప్పక నిన్ను పెళ్ళాడుతుంది. అయితే ఇప్పు డది సముద్రం మీద ఒక దీవిలో దాగి ఉన్నది. దాన్ని రప్పించాలి," అన్నాడు. అయన సముద్ర లోకంనుంచి ఒక దూతను రప్పించి, తన కుమార్తెను వెతికి వెంటనే తీసుకు రమ్మని ఆజ్ఞాపించాడు. కొద్ది సేపట్లోనే వాడు దీవికిపోయి జహ్నారానూ, ఆమె చెలికత్తెనూ వెంట పెట్టుకుని తిరిగివచ్చాడు.

సమందల్ రాజు తన కుమార్తెను అందరికీ పరిచయం చేసి, బద్రబసీంను చూపుతూ జహ్నారాతో, "అమ్మాయీ, నిన్నీ కుర్రవాడి కిచ్చి పెళ్ళి చేస్తానని మాట ఇచ్చాను. ఇతని కన్న అందగాడూ, పెద్ద చక్రవర్తీ, ఉత్తముడూ ప్రపంచంలో మరి లేడు. మీరిద్దరూ సమమైన జోడు అని నా నమ్మకం," అని చెప్పాడు.

జహ్నారా తల వంచుకుని, "మీ మాటే నాకు శాసనం. మీరు చెప్పారు గనక ఇక నుంచీ ఇతన్ని నా హృదయంలో ప్రతిష్ఠించుకుంటాను," అన్నది. ఈ మాటకు అందరూ సంతోషించారు.

వెంటనే కాజీనీ, సాక్షులనూ పిలిపించి వివాహపత్రం రాయించారు. వివాహం అత్యంత వైభవంగా జరిగింది. అందరూ సుఖంగా ఉన్నారు. —(అయిపోయింది)





పెళ్లికూతురు

ఒక మహా ధనికుడైన భూస్వామి ఉండేవాడు. ఆయనకు లంకంత ఇల్లుండేది; కట్టుకు పోయినంత బంగారమూ, వెండీ ఉండేవి; కనుచూపు మేరదాకా పొలాలుండేవి. కాని ఆయనకు ఒకటే లోటు—ఆయన భార్య చనిపోయింది.

ఒకనాడు పొరుగున ఉండే ఒక రైతు కూతురు భూస్వామి ఇంట పని చెయ్యటానికి వచ్చింది. ఆ పిల్ల భూస్వామికి చాలా నచ్చింది.

పేదయింటి పిల్ల గదా, తాను అడగటమే వ్యవధిగా ఎగిరి, గంతేసి తనను చేసుకుంటుం దనుకున్నాడు.

అందుచేత ఆయన ఆ పిల్లతో తాను మళ్లీ పెళ్ళాడదా మనుకుంటున్నట్టు చెప్పాడు.

"అలాగాండీ?" అని పైకి అని ఆ పిల్ల తనలో, "ఈ ముసలినక్కకి పెళ్ళే తక్కువయింది గామాలు!" అనుకున్నది.

"అవునే! నిన్నే చేసుకుందా మనుకుంటున్నాను," అన్నాడు భూస్వామి.

"నేనా? నే నెందుకు లెండి!" అన్నదా పిల్ల తాపీగా.

తన మాటకు ఎదురు చెప్పిందని భూస్వామికి రోషం వచ్చింది.

కాని ఆయన ఎంత పట్టుదలగా అడిగితే ఆ పిల్ల అంత ఖచ్చితంగా ఆయనను నిరాకరించింది.

పిల్లతో మాట్లాడి* లాభం లేదనుకుని భూస్వామి పిల్ల తండ్రి అయిన రైతును పిలిపించి, "నన్ను పెళ్ళాడటానికి నీ కూతుర్ని ఒప్పిస్తివా, నాకు నీ విప్పవలసిన బాకీ రద్దు చేయిస్తాను, నీ చేలో కలిసే పొలం కూడా ఇస్తాను," అన్నాడు.

"పసిపిల్ల, దాని కేమీ తెలీదు లెండి. దాన్ని నేను ఒప్పిస్తాగా!" అని రైతు భూస్వామికి మాట యిచ్చి ఇంటికి వచ్చాడు.

ఎస్. రామమూర్తి



కాని అతను నయానా, భయానా కూడా కూతురి చేత ఆ పెళ్ళికి సరే ననిపించలేక పోయాడు. ఆ భూస్వామి ఎత్తు ధనం ఇచ్చినా తన కాయన అక్కర్లేదని ఆ పిల్ల చెప్పేసింది.

రోజులు గడిచాయి. రైతు జవాబు కోసం ఆత్రంగా ఎదురుచూసే భూస్వామికి ఓర్పు సన్నగిల్లింది. ఆయన రైతును పిలిపించి, "పిల్లను ఒప్పిస్తానని మాట ఇచ్చావు. ఎంతకాలం ఎదురు చూడమంటావు? వెంటనే తేల్చెయ్యి," అన్నాడు.

రైతు కేమనాలో తోచక, "నా దేమీ ఆలస్యం లేదు. మీరు పెళ్ళి ప్రయత్నాలు కానివ్వండి," అన్నాడు.

"పిల్ల ఒప్పుకున్నదా?" అని భూస్వామి అడిగాడు.

"అది ఒప్పుకునే దేమిటి? దాని ఇష్ట మేముంది? ముహూర్తాని కంతా ఏర్పాటు చేసి నాకు కబురు చెయ్యండి. మీ ఇంట పని ఉన్నదని దాన్ని పంపిస్తాను. మీరు చప్పున మూడు ముళ్ళూ వేసెయ్యండి," అన్నాడు రైతు.

ఈ ఉపాయం భూస్వామికి అద్భుతంగా నచ్చింది. ఆయన పెళ్ళి ఏర్పాట్లు చేయించాడు. పిలవ వలసిన వారి నందరినీ ఆహ్వానించాడు. పురోహితుడు దగ్గరనుంచీ అందరూ సిద్ధంగా ఉన్నారు. అప్పుడు భూస్వామి తన నౌకర్లలో ఒకణ్ణి పిలిచి, "ఒరే, మన పొరుగున ఉండే రైతు ఇంటికి వెళ్ళి, ఆయన ఏదో పంపిస్తా నన్నాడు, దాన్ని వెంటపెట్టుకు రా!" అన్నాడు.

నౌకరు కుర్రాడు రైతు ఇంటికి పోయి, "దండాలండి. తమరు మా దొరగారింటి కేదో పంపిస్తానన్నారట, వెంటనే తీసుకు రమ్మన్నారు," అన్నాడు.

"అదుగో, ఆ బీడులో ఉన్నది. వెంట పెట్టు కెళ్ళు," అన్నాడు రైతు.

నౌకరు కుర్రాడు బీడుకు పరిగెత్తి వెళ్ళి, అక్కడ పచ్చిగడ్డి కోస్తున్న రైతు కూతుర్ని

చూసి, "మా దొరగారింటికి మీ నాన్నగారేదో పంపిస్తానన్నారట. వెంట పెట్టుకు పోతాను," అన్నాడు.

ఆ పిల్ల, "ఓహెూ! ఇదా ఎత్తు?" అనుకుని, పైకి, "మీ నల్ల గుఱ్రపుపిల్ల గామాలు. అదుగో, ఆ కంచెకు అవతల కట్టి ఉన్నది. తీసుకు పో!" అన్నది.

నౌకరు కంచె మలుపు తిరిగివెళ్ళి, అక్కడ కట్టి ఉన్న నల్ల గుఱ్రపుపిల్లను విప్పి, దాని మీద ఎక్కి, దౌడు తీస్తూ భూస్వామి ఇంటికి తిరిగి వచ్చాడు.

వాణ్ణి చూడగానే భూస్వామి, "తెచ్చావుట్రా?" అని అడిగాడు.


"తెచ్చానండి. వాకిలి దగ్గిర ఉన్నది," అన్నాడు నౌకరు.

"అయితే మరి మేడ మీదికి తీసుకు వెళ్ళూ!" అన్నాడు భూస్వామి.

"మేడ మీది కాండి? నా వల్ల అవుతుందాండి?" అన్నాడు నౌకరు తెల్లబోయి.

పెళ్ళికూతురు మోరాయిస్తున్నదనీ, ఒకరికి ఇద్దరు ఉండటం మేలనీ అనుకుని భూస్వామి, "ఒరే, నీ ఒక్కడి వల్లా కాకపోతే ఎవరినన్నా తోడు తీసుకో. చప్పున పని కావాలి," అన్నాడు.

నౌకరూ, మరి కొందరూ కలిసి, గుఱ్రప్పిల్లను ముందు నుంచి లాగుతూ, వెనక



నుంచి తోస్తూ, ఎలా గయితేనేం, మెట్లె క్కించి మేడ మీది గదిలోకి చేర్చారు.

"పైకి చేరవేశానండి. చచ్చి చెడ్డంత పని అయిందండి," అన్నాడు నౌకరు కుర్రాడు తిరిగివచ్చి.

"నీ శ్రమ ఉంచుకోనులేరా. నువు వెళ్ళి దాన్ని అలంకరించమని ఆడంగులతో చెప్పు," అన్నాడు యజమాని.

"అదేమిటి, దొరా!" అన్నాడు నౌకరు ఆశ్చర్యంతో.

"నువ్విప్పుడు మాట్లాడకంతే! దానికి చీరా అదీకట్టి, నగలూ అవీ పెట్టమను. దండా, తాళిబొట్టూ మరిచేరు!" అన్నాడు భూస్వామి.

నౌకరు వెళ్ళి దాసీ జనంతో, "ఇదుగో మీ రంతా వెళ్ళి గుర్రప్పిల్లని పెళ్ళికూతురిని చేయాలి. దొరగారి ఆజ్ఞ! చూడ వచ్చిన వాళ్ళ కందరికీ కడుపు చెక్కలై పోవాలి సిందే!" అన్నాడు.

దాసీలు వెళ్ళి గుర్రప్పిల్లకు చేయవల సినవన్నీ చేసి, పెళ్ళికూతుర్ని చేశారు నౌకరు కుర్రవాడు కిందికి వెళ్ళి తన యజ మానితో, "బాబుగారూ, అంతా సిద్ధం," అని చెప్పాడు.

"భేష్! అయితే చూస్తారేం చప్పున దాన్ని కిందికి తీసుకురండి," అన్నాడు భూస్వామి ఉత్సాహంగా.


మెట్ల మీద టకటకా పెద్ద చప్పుడయింది. గుర్రం మెట్లు దిగి పెళ్ళి చావడిలోకి వచ్చే సరికి అతిథులూ, ఆహూతులూ కిలకిలా నవ్వసాగారు. క్రమంగా ఆ నవ్వులే పెద్ద ఉప్పెన అయిపోయాయి.

భూస్వామి రెండో పెళ్ళి ప్రారంభంకాక ముందే పూర్తి అయిపోయింది.

పెళ్ళి చూడవచ్చిన వారంతా ఎవరి దారిన వారు వెళ్ళిపోయారు.

పాపం, ఆ మానవుడు తిరిగి పెళ్ళి మాట స్మరిస్తే ఒట్టు!




P. G. REDDY



పోయిన అమరత్వం

పట్టువదలని విక్రమార్కుడు తిరిగి చెట్టు వద్దకు వెళ్ళి, చెట్టు పై నుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, ఏ మహా ఫలితం కోరి నీవీ అపరాత్రివేళ ఇలా శ్రమ పడుతున్నావో తెలియదుగాని, అమరత్వం లభించినా దాన్ని పోగొట్టుకునే వారుంటారు. ఇందుకు తార్కాణంగా నీకు చారుకేశి అనే వాడి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా విను," అంటూ ఇలా చెప్ప నారంభించాడు:

పూర్వం గాంధారదేశం పై ఎడారివాసులు దాడి చేసినప్పుడు అక్కడి చిల్లర రాజులు వారి ధాటికి తట్టుకోలేక పోయారు. అంతు లేని ఈ దాడులతో దేశమంతా నాశనమై పోయే పరిస్థితి ఏర్పడింది. అప్పుడు గాంధారేయు డనే వాడు దేశమంతా తిరిగి, ప్రజలకు పౌరుషం నూరి పోసి, ప్రజలలో ధైర్యసాహసాలు గల యువకులను చేరదీసి,


బేతాళ కథలు

వారికి శిక్షణ ఇచ్చి, అజేయమైన సైన్యంగా తయారుచేసి, శత్రువులకు సింహస్వప్నంగా తయారయాడు. గాంధారేయుడి అనుచరు లందరికీ గాంధారేయులనే పేరు వచ్చింది. ఈ గాంధారేయుల మూలంగా గాంధార దేశం తిరిగి కొత్త జీవం పొంది, సుభిక్షంగా తయారయింది. దేశానికి శత్రు భయం తీరి పోయింది. రాజులకు రక్షణ లభించింది.

గాంధారేయులు రాజ్యాభిలాష గలవారు కారు. యుద్ధాలు వెనకపడి శాంతి నెల కొన్నాక వారు తమ శక్తులను వృథా పుచ్చ కుండా వేటలో కాలం గడిపేవారు.

ఒక ఏడు వారు వసంతకాలంలో కుశ పర్వతాల మీద వేటకు వెళ్ళారు. వారి వెంట గాంధారేయుడి కొడుకైన చారుకేశి కూడా ఉన్నాడు. మిగిలిన వారంతా వేటలో నిమగ్నులై ఉంటే చారుకేశి మాత్రం ఒక కొండ మీద కూర్చుని దిగువగా ఉన్న లోయ లనూ, దూరాన ఉన్న కొండలనూ చూస్తూ, ఆ ఆనందంలో నిమగ్నుడయాడు.

అతను అలా చూస్తూండగానే, దిగువన ఉన్న లోయలోని సరోవర ప్రాంతం నుంచి ఒక మబ్బులాటిది లేచి అతని కేసి రాసాగింది. సమీపానికి వచ్చినాక మబ్బు విచ్చిపోయి, అందులో ఒక విమానమూ,



ఆ విమానంలో ఒక దేవకన్యా ఉండటం అతను చూసి ఆశ్చర్యపోయాడు.

విమానం చారుకేశి సమీపంలో ఆగింది. దాని లోపల ఉన్న దేవకన్య అతనితో, "నేను విద్యాధర చక్రవర్తి కుమార్తెను, విద్యాధరిని. నిన్ను చాలా కాలంగా ప్రేమించి, ఎంతో శ్రమపడి మా తండ్రిగారి అనుమతిపొంది, నీకు సమ్మతమైతే నిన్ను తీసుకుపోయి పెళ్ళాడదామని వచ్చాను. నన్ను పెళ్ళాడినట్టయితే నీకు దేవత్వం లభిస్తుంది; నీకు ముసలితనమూ, చావూ ఉండవు. నీవు కలలో కూడా ఊహించని సుఖాలు సమకూరుతాయి," అన్నది.

చారుకేశి కిదంతా స్వప్నంలాగా ఉన్నది. తానేమి చేస్తున్నదీ తెలియని వాడిలాగా అతను విమానంలోకి వెళ్ళి విద్యాధరి పక్కన కూచున్నాడు. విమానం కదిలింది. ఆ ప్రాంతంలో అక్కడక్కడా నిలబడి ఆర్త నాదాలు చేస్తున్న గాంధారేయుల కేసి అతను ఒక్కసారి చూశాడు. కాని వారి కేకలు అతని చెవుల కెక్కలేదు.

విమానం కొండల మీదుగా సముద్రాల మీదుగా ప్రయాణించి విద్యాధర లోకం చేరుకున్నది. అంత అందమైన ప్రదేశం చారుకేశి ఏనాడూ ఊహించలేదు. అక్కడి ప్రతి చెట్టూ, ప్రతి పొదా, ప్రతి ఇల్లూ తీర్చి దిద్దినట్టున్నది. అక్కడి మనుష్యులలో కూడా అనాకారి తనమనేది మచ్చుకైనా లేదు. విద్యాధర చక్రవర్తి చారుకేశికి స్వాగతం చెప్పి, ఆ రోజే అతనికి తన కుమార్తె నిచ్చి పెళ్ళి చేశాడు. ఆ పెళ్ళికి మంత్ర తంత్రా లేమీ లేవు గాని, విందు వినోదాలు అద్భుతంగా జరిగాయి.

ఆ తరవాత అతను ఒక్క క్షణం తీరిక లేకుండా వర్ణనాతీతమైన భోగాలలో మునిగి తేలసాగాడు. అతని జీవితం ఒక మధుర స్వప్నంగా, కాలమానం తెలియరాకుండా, చీకు చింతలనేవి ఎలా ఉంటాయో కూడా మరిచిపోయేలాగా సాగిపోయింది. అతను



కోరటమూ, కోరిక ఈడేరక పోవటమూ అన్నది లేదు. చారుకేశి పొందిన సుఖాలు నరలోకంలో సాధ్యపడేవి కావు.

కొంతకాలం గడిచాక చారుకేశిలో ఒక చిత్రమైన మార్పు వచ్చింది. అతనికి నిద్రలో కలలు రాసాగాయి. అవి విద్యాధర లోకానికి సంబంధించినవి కావు, గాంధార దేశానికీ, అక్కడి జీవితానికీ సంబంధించినవి. అక్కడి సరస్సులలో గాంధారేయులు ఈతలు కొట్టటమూ, వారు అరణ్యాలలో అడవి పందులనూ, ఇతర మృగాలనూ వేటాడటమూ, తన అప్తులూ మిత్రులూ తన వెంట ఉండటమూ మొదలైన వివరాలన్నీ అతను కలగన్నాడు. ఒక రాత్రివేళ అతను నిద్ర లేచి, కలలో చూసినదంతా తనకు దూరమైనందుకు చింత పడేవాడు. అలా ఉన్నావేమని భార్య అడిగితే, "మరేమీలేదు. కలలో ఫలాని ఫలాని వాళ్ళను చూశాను. అందరమూ కలిసి అడవిలో లేళ్ళను వేటాడుతున్నాంట!..." అనే వాడు.

మరి కొంత కాలం గడిచింది. చారుకేశి తన దేశాన్ని గురించి కలవరించటం జాస్తి అయింది గాని ఏమీ తగ్గలేదు.

"నరలోకం గురించి అస్తమానమూ ఆలోచించటానికి అక్కడ ఏముంది? అడుగడుగునా బాధలే. జబ్బులూ, ముసలి





తనమూ, చావులూ! ఏ ఋతువూ సుఖంగా ఉండదు. వేసవి వేడి, అది పోతే వర్షాలు, అవిపోతే చలి. చలికాలం రాగానే చెట్లన్నీ మోడైపోతాయి. ఎండాకాలం రాగానే మడుగులన్నీ ఇంకిపోతాయి," అన్నది విద్యాధరి తన భర్తతో.

"అలా అనకు. వేసవి తరవాత వానలు కురిస్తే ఎంత సంతోషంగా ఉంటుంది! శీతాకాలంలో మోడైన చెట్లు తిరిగి వసంతంలో చిగిర్చి, పక్షులు పాడుతుంటే ఎంత ఆనందంగా ఉంటుంది! చావు ఉంటేనేం గాక, ఎప్పటి కప్పుడు కొత్త జీవితం ఉండనే ఉన్నది. నన్ను ఒకరోజుపాటు మా గాంధార దేశానికి వెళ్ళిరానీ. ఒక్కసారి ఆ పరిసరాలన్నీ చూడాలని ఉన్నది," అని భార్యను చారుకేశి వేడుకున్నాడు.

అతనికి నరలోకం పైకి బుద్ధి మళ్ళటం ఆమెకు ఏమాత్రమూ ఇష్టంలేదు. అయినా అతను అక్కడికి వెళ్ళి రావటానికి ఒప్పుకున్నది. "విమానంలో వెళ్ళి ఏయే స్థలాలు చూడాలని ఉన్నదో అవన్నీ చూసి రండి. కాని ఒక్కటి మాత్రం చెయ్యవద్దు–అక్కడి భూమిమీద కాలు మోపవద్దు, విమానంలో నుంచి కిందికి దిగవద్దు," అని విద్యాధరి చారుకేశితో అన్నది.

అతను పరమానందం చెంది విమానంలో ఎక్కి త్వరలోనే తన మాతృదేశానికి వచ్చాడు. గాంధారేయులు తరుచు విహరించే చోట్లూ, వేటాడే చోట్లూ, శిబిరాలు ఏర్పాటు చేసుకునే చోట్లూ, అన్నీ గాలించాడు. కాని ఎక్కడా వారి జాడ గాని, సందడిగాని పొడగట్ట లేదు. తన తండ్రీ, అతని అనుచరులూ గాంధారదేశం విడిచి ఇంకో దేశానికి వలస వెళ్ళి ఉంటారా అని అతననుకున్నాడు.

ఒక చోట ఒక పొలంలో పని చేసుకుంటున్న రైతును పిలిచి అతను, "ఈ ప్రాంతంలో గాంధారేయులనే యోధులుండే

వాను. వా రెక్కడికి పోయారో నీకు తెలుసా?'' అని అడిగాడు.

''ఎక్కడి గాంధారేయులు, ఎక్కడి కథ? వాళ్ళు పోయి మూడు వందల ఏళ్ళు దాటిపోయింది!'' అన్నాడు రైతు.

చారుకేశి తన చెవులను నమ్మలేక పోయాడు. అతను విమానాన్ని అక్కడి నుంచి బయలుదేరతీసి వెళుతుండగా అతని కొక దృశ్యం కంటపడింది. నలుగురు మనుషులు ఒక కొండలో గని తవ్వు తున్నారు. ఆ నలుగురూ కలిసి ఒక బండ రాయిని కదిలించటానికి నానా పాట్లూ పడుతున్నారు.


''మనుషు లింత నీరసించి పోయా రేమిటి? గాంధారేయుల్లో ఏ ఒకడైనా సునా యాసంగా ఎత్తి పైన వేసే ఈ బండను నలుగురు చేరి కదిలించలేక ముక్కుతున్నా రేమిటి?'' అనుకుంటూ చారుకేశి, తన బలం వారికి చూపే ఉద్దేశంతో విమానాన్ని నేల పైకి దించి, దానిలో నుంచి దిగి పరిగెత్తాడు. అతను రెండడుగులు వేశాడో లేదో పడి పోయాడు. ఆ క్షణంలోనే విమానం మాయ మయింది. గనిలో పనిచేసే వాళ్ళు పరిగెత్తి వచ్చి చూసేసరికి వాళ్ళకి ఎండి వొరుగై పోయిన అతి ముసలివాడి కళేబరం మాత్రమే కనిపించింది.



బేతాళు డీ కథ చెప్పి, "రాజా, నాకొక్క సందేహం. సాధారణ మానవులకు అతీత మైన దేవత్వాన్నీ, అమరత్వాన్నీ పోగొట్టుకుని, సుఖాలన్నిటినీ విడిచిపుచ్చి, తన భార్య అయిన విద్యాధరిని కూడా పోగొట్టుకుని చారుకేశి దిక్కులేని చావు చావటానికి కారణమేమిటి? ఈ ప్రశ్నకు సమాధానం తెలిసికూడా చెప్పకపోయావో నీ తల పగిలి పోతుంది," అన్నాడు.

దానికి విక్రమార్కుడు, "చారుకేశి దేవత్వం పొందినా తన మానవత్వాన్ని కోల్పోలేదు. లేని దాని కొరకు చింతించటం మానవ స్వభావం. అలాటి స్వభావం ఉండటంచేతనే మానవులు ముందుకు పోగలుగుతున్నారు. దేవలోకంలో ఉన్న చారుకేశికి ప్రత్యక్షమైన కష్టాలేమీ లేవు. అతని కోరికలన్నీ తీరుతూనే ఉన్నాయి. అందు చేతనే తీరని కోరిక ఒక్కటీ కలల ద్వారా అతనిలో ప్రవేశించింది. అది కూడా మానవ సహజమైన కోరికే. మనిషి అచ్చుగా సుఖపడటానికే బతకడు, ఇతరులను సుఖపెట్టటానికికూడా బతుకుతాడు. అతని తండ్రీ, ఆయన అనుచరులూ అలాగే బతికారు. విద్యాధర లోకంలో చారుకేశికి ఇతరులను సుఖపెట్టే అవకాశం పోయింది. అటువంటి అవకాశాన్ని వెతుక్కుంటూ అతను నరలోకానికి, అందులోనూ తన జన్మభూమికి తిరిగి వచ్చాడు. జన్మభూమి స్వర్గాన్ని మించినదంటారు గదా! వచ్చిన వాడు గనిలో పని చేస్తున్న వారిని చూడగానే వారికి సహాయం చెయ్యాలని నిశ్చయించుకున్నాడు. అదే అతనికి నిజమైన సార్థక్యం. అందుకే, అతను భార్య చెప్పిన మాటలు మరిచి నేలపై అడుగు పెట్టాడు. ఏవిధంగా చూసినా చారుకేశి చేసిన పని స్వాభావికమైనదే," అన్నాడు.

రాజు కీ విధంగా మౌనభంగం కలగగానే బేతాళుడు శవంతో సహా మాయమై మళ్ళీ చెట్టెక్కాడు. (కల్పితం)





కఠిన వ్రతం

ఒక రాజుకూ, రాణికీ పన్నెండు మంది కొడుకు లుండేవారు. లేని దాని కోసం తపించటం మానవ స్వభావం గనక రాణి తన కడుపున ఆడపిల్ల కలగక పోయెనే అని చాలా బాధపడేది. ఒకనా డామె దేవి ఆలయానికి వెళ్ళి, అక్కడ ఉండే అందమైన దేవి విగ్రహాన్ని చూసి, "నా కిలాటి కూతురు పుట్టితే, నా కొడుకు లందరూ లేక పోయినా విచారించను గద!" అనుకున్నది మనసులో.


వెంటనే ఆమె శరీరమంతా అదిరినట్టయింది. "పాపిష్టిదాన్ని, ఎలాటి కోరిక కోరాను? ఎందు కిలా కోరాను?" అని ఆమె తనలో తాను కుళ్ళిపోయింది. కాని కాలక్రమాన ఆమె ఆ సంగతి మరిచి పోయింది కూడా.

తన కోరిక నిజంగా నెర వేరుతుందని ఆమె కలలో కూడా అనుకో లేదు.

ఇది జరిగిన కొద్ది కాలానికే రాణి గర్భవతిగా ఉండి సకాలాన ఒక ఆడపిల్లను కన్నది. ఆ పిల్ల భూమి మీద పడ్డ క్షణం లోనే పన్నెండు మంది రాజకుమారులూ అడవిబాతులుగా మారి ఆకాశమార్గాన ఎటో ఎగిరిపోయారు. వారి జాడ ఎవరికీ తిరిగి తెలియరాలేదు.

పన్నెండేళ్ళు గడిచాయి. రాజకుమార్తె అపూర్వ లావణ్యవతిగా ఎదిగి వచ్చి, ఆలయంలోని దేవీ విగ్రహానికి ప్రాణం వచ్చిందా అన్నట్టుగా కనిపించ సాగింది. తనకు పన్నెండుగురు అన్న లుండేవారనీ, తాను పుట్టిన క్షణానే వారు పక్షులుగా మారి ఎటో వెళ్ళిపోయారనీ ఆమె విన్నది, కాని అలా జరగటానికి కారణమేమిటో ఆమెకు తెలియదు. అస్తమానమూ ఒంటరిగా ఉండటం చేత తన దగ్గిర అన్నలు లేని కొరత ఆమెను మరింతగా బాధిస్తూ వచ్చింది.

ఆర్. ప్రసాదరావు



చివర కామెకు అన్నలను గురించి నిజం తెలుసుకోవాలన్నది ఒక మనోవ్యాధిగా పరిణమించింది. తన కూతురి దుస్థితి చూడలేక రాణి ఆమెతో జరిగినదంతా చెప్పేసింది.

రాజకుమార్తె తల్లి నేమీ అనక, "నా అన్నలు పక్షులు కావటానికి నేనే కారకురాలి నన్న మాట. పాపం, పన్నెండేళ్ళుగా వాళ్ళు ఎలాటి కష్టాలు పడుతున్నారో! నేను వెళ్ళి వాళ్ళను కలుసుకుని, సాధ్యమైతే వారిని మామూలు మనుషులను చేస్తాను," అన్నది.

కళ్ళ ఎదట కనిపిస్తున్న ఒక్క బిడ్డా తనకు కాకుండా పోతుందేమోనని భయపడి రాణి భటులను ఆమెకు రాత్రింబగళ్ళు కాపలా ఉండమన్నది. అయినా, ఆ రోజు అర్ధరాత్రివేళ రాజకుమార్తె రాజగృహం వదిలిపెట్టి అరణ్యమార్గం పట్టి ప్రయాణం సాగించింది. ఆమె తన వెంట కొంత ఆహారం తెచ్చుకున్నది. అది గాక అడవిలో ఆమెకు అనేక రకాల ఫలాలు కూడా దొరికాయి. ఆమె ఆ రాత్రీ, మర్నాడు పగలూ నడిచి, సాయంకాలాని కల్లా ఒక కుటీరం చేరుకున్నది. దాని చుట్టూ పూలమొక్కలు విరగబూచి ఉన్నాయి. లోపల ఒక భాగంలో వంట సిద్ధంచేసి ఉన్నది, మరొక భాగంలో పన్నెండు పక్కలున్నాయి.

ఆమె కుటీరమంతా కలయజూసేటంతలో బయట అడుగుల చప్పుడయింది. మరు క్షణం పన్నెండుగురు చక్కని యువకులు లోపలికి వచ్చారు. వారందరికీ ఆమెను చూస్తూనే ఆశ్చర్యమూ, విచారమూ కలిగినట్టు కనిపించింది.

"నిన్నే అభాగ్యదేవత ఇక్కడికి తీసుకు వచ్చింది? ఒక ఆడపిల్ల కారణంగా మేము తల్లిదండ్రులకు దూరమై పగలల్లా బాతుల రూపంలో బతుకుతున్నాం. పన్నెండేళ్ళుగా ఈ శాపం మమ్మల్ని వేధిస్తున్నది. అందుచేత, మాకు ఆడిపిల్ల దొరికినట్టయితే దాన్ని

చంపేస్తామని శపథం చేశాం. నిన్ను చూస్తే అందంగా ఉన్నావు. అమాయకురాలివిగా కనిపిస్తున్నావు. నీ ప్రాణాలు తీయటం అన్యాయమే, కాని మా శపథం దాటరానిది," అన్నారు యువకులు.

"కావచ్చు, కాని నేనే మీచెల్లెల్ని. మీ సంగతంతా నిన్ననే నాకు తెలిసింది. తెలియగానే మిమ్మల్ని వెతుక్కుంటూ, మీకీ దుర్గతి తప్పించుదామనే ఉద్దేశంతో, బయలుదేరి యిక్కడికి వచ్చాను," అన్నది రాజ కుమార్తె.


ఆమె అన్నలు సిగ్గుతో తలలు వంచి, "ఎందుకు చేశా మీ దిక్కుమాలిన శపథం!" అని గొణుక్కున్నారు.

ఆ సమయంలో వాకిలి వద్ద ఒక స్త్రీ కనిపించి, "చాల్లెండి, మీ శపథమూ మీరూనూ! ఆ పిల్ల మీద చెయ్యి చేసుకున్నారో, మిమ్మల్ని చెరువులో పాచిగా మార్చేయగలను, జాగ్రత్త. ఏమిటనుకుంటున్నారు? ఆ పిల్ల మీకున్న శాపాన్ని పోగొట్టటానికే వచ్చింది. అయితే అది సులభం కాదు. అందుకుగాను ఆమె అతి కఠోరమైన నియమాలు అవలంబించాలి. అడవిలో దొరికే పీచు తెచ్చి పేని ఆమె మీ పన్నెండు మందికీ పన్నెండు చొక్కాలు



అల్లాలి. ఈ పని పూర్తి కావటానికి అయిదేళ్ళు పట్టుతుంది. అంతదాకా ఆమె మాట్లాడరాదు, నవ్వరాదు, ఏడవరాదు. వీటిలో ఏ పని చేసినా వ్రత భంగమవుతుంది; మీరు యావజ్జీవమూ పక్షులుగానే ఉండిపోతారు. కనక మీ రామెను మీ మేలు కొరకైనా వెయ్యి కళ్ళతో కనిపెట్టి కాపాడండి," అని హెచ్చరించి అంతర్ధానమయింది. అన్న లందరూ పరమానంద భరితులై తమ చెల్లెలిని కౌగలించుకుని ముద్దు పెట్టుకున్నారు.

చెల్లెలు అన్నల విమోచనం కొరకు వ్రతం పట్టి వారికి కావలిసిన చొక్కాలు



తయారు చేయసాగింది. మూడేళ్ళు గడిచాయి. ఈ కాలంలో ఆమె మాట్లాడలేదు, నవ్వలేదు, ఏడవలేదు. అప్పటికి ఎనిమిది చొక్కాలు తయారయాయి.

ఒకనా డామె పూలమొక్కల మధ్య తోటలో కూచుని దారం వడుకుతూండగా ఒక రాజకుమారుడు బయటి వాకిలి వద్దకు వచ్చి, "లోపలికి రావచ్చునా?" అని అడిగాడు. ఆమె తల ఆడించిన మీదట అతను లోపలికి అడుగు పెట్టి ఆమె ఉన్న చోటికి వచ్చి, తాను అరణ్యం అవతల ఉండే నగరానికి రాజుననీ, వేటకై వచ్చాననీ ఆమెకు చెప్పాడు. అంతటితో పోనివ్వక అతను ఆమెను తన వెంట తన రాజధానికి వచ్చి తనని పెళ్ళాడమని వేడుకున్నాడు.


అతనికి తనపై ప్రేమ కలిగినట్టు ఆమె గ్రహించింది. నిజానికి అతనిపై ఆమెకు కూడా అంత ప్రేమా కలిగింది. కాని ఆమె తన అన్నలను వదిలిపెట్టి వెళ్ళలేక చాలా సార్లు తల అడ్డంగా తిప్పింది. కాని చిట్టచివరకు ఆమె అతని ప్రార్థనకు లొంగిపోయి, తల ఆడించి, అతని చేతిలో చెయ్యి వేసి తన సమ్మతిని సూచించింది. తాను ఈ యువకుడైన రాజు వెంట వెళ్ళినప్పటికీ తన అన్నలు తన జాడ తెలుసుకోగలుగుతారని ఆమెకు తెలుసు.

అతని వెంట బయలుదేరే ముందు ఆమె తాను సిద్ధం చేసిన చొక్కాలను ఒక తట్టలోనూ, తాను పోగుచేసి తెచ్చుకున్న పీచును మరొక తట్టలోనూ వెంట తీసుకున్నది. ఈ తట్టలను రాజుయొక్క నౌకర్లు ఎత్తుకున్నారు. తరవాత రాజు ఆమెను తన గుర్రం పై ఎక్కించుకుని ఇంటికి బయలుదేరి వెళ్ళాడు. త్వరలోనే వారిద్దరికీ వైభవంగా వివాహం జరిగిపోయింది.

చూపులను బట్టే గాక ప్రవర్తనను బట్టి కూడా రాజు తన భార్య తప్పక ఏ రాజకుమార్తో అయి ఉంటుందని రూఢి చేసు

కున్నాడు. అతను తా నామెను వివాహం చేసుకున్నందుకు ఏమాత్రమూ పశ్చాత్తాప పడలేదు. కాని అతని సవతితల్లి మాత్రం అనవలసిన మాటలన్నీ అన్నది. ఆమె ఏ కోయవాడి కూతురో అయి ఉంటుందని ఆమె ఉద్దేశం. తాను రాజూ, సర్వస్వతంత్రుడూ గనక అతను తన సవతి తల్లి మాటలు ఏ మాత్రం లక్ష్యపెట్టలేదు. ఆమె కూడా తన అన్నల కోసం చొక్కాలు అల్లే పని మానలేదు.

ఒక ఏడాది గడిచింది. ఆమె ఒక చక్కని మగబిడ్డను ప్రసవించింది. రాజు ఆనందపారవశ్యంలో మునిగిపోయాడు. ఆ భార్యా భర్తల పొంగూ, పిల్లవాడు పుట్టినందుకు జరిగిన ఉత్సవాల వైభవమూ చూసి రాజుగారి సవతి తల్లి కళ్ళలో నిప్పులు పోసుకున్నది. తన సవతి కొడుకు మనస్సు భార్య పట్ల విరిగేలాగు చెయ్యటాని కామె ఒక దురాలోచన చేసింది. బాలింతరాలికి మత్తుమందు ఇప్పించింది. తరవాత ఆమె చంటిబిడ్డను ఎలా మాయం చెయ్యటమా అని ఆలోచిస్తూండగా కిటికీలోనుంచి తోటలో నోరు తెరుచుకుని, అర్రుచాచుకుని ఉన్న తోడేలొకటి కనిపించింది. వెంటనే ఆమె కిటికీ వద్దకు బిడ్డను తీసుకుపోయి బయటికి విసిరి వేసింది.





తోడేలు ఒడుపుగా ఆ బిడ్డను నోట కరుచుకుని, వెనక్కు తిరిగి అతివేగంగా అడవి కేసి వెళ్ళిపోయింది.

తరవాత సవతి రాజమాత తన వేలు చీరుకుని, ఒళ్ళు తెలియని మత్తులో ఉన్న బాలింతరాలి మూతికి రక్తం రాచి తన దారిన తాను అవతలికి వెళ్ళిపోయింది. రాజు వేట నుంచి తిరిగి వచ్చేసరికి సవతి తల్లి ఎదురై, "ఎంత పని జరిగిందో చూడు, నాయనా?" అని కల్లబొల్లి ఏడుపులు ఏడ్చి, మొసలి కన్నీళ్ళు కార్చుతూ, అతన్ని అతని భార్య పడుకుని ఉండే గది లోపలికి లాక్కొచ్చి చూపింది.

తన భార్య మూతికి రక్తమూ, పక్కలో పిల్లవాడు లేకపోవటమూ చూసి రాజు భయ దుఃఖాలతో సతమతమయాడు. ఈ వార్త పైకెక్కడా పొక్కరాదని అతను ఆజ్ఞాపించాడు; ఏ తోడేలో వచ్చి తల్లి పక్కలో ఉన్న పిల్లవాణ్ణి ఎత్తుకు పోయినట్టు అందరికీ చెప్పమని అతను తన సవతి తల్లితో అన్నాడు. ఆమె సరే నన్నదే గాని, చాటుగా అందరితోనూ తన కోడలి మూతికి రక్తం ఉండటమూ, పిల్లవాడు మాయం కావటమూ గురించి చెప్పింది.

ఈ సంఘటన వల్ల అందరికన్న ఎక్కువ వేదన పడిన మనిషి రాజకుమార్తె. ఒక వంక పిల్లవాడు పోయాడు, మరొక వంక భర్తకు తన పై అనుమానం కలిగింది. ఇంతకు మించిన బాధ ఏముంటుంది? అయినా ఆమె తన బాధను నిగ్రహించుకున్నది, పైకి దుఃఖించ లేదు; తన అన్నలకు చొక్కాలు తయారు చెయ్యటంలో నిమగ్నురా లయింది. అప్పుడప్పుడూ ఆమె అన్నలు పక్షుల రూపంలో వచ్చి, తోటలోని చెట్ల మీద వాలీ, కిటికీల వద్ద వాలీ ఆమెను చూసుకుని వెళుతూండేవారు.

మరొక సంవత్సరం గడిచింది. పదకొండు చొక్కాలు పూర్తి అయాయి. పన్నెం

డవది కూడా చాలా వరకు పూర్తి అయింది. ఇంకా కొంచెం కొరవ ఉండగా ఆమెకు మళ్ళీ కాన్పు వచ్చింది. ఈ సారి ఆమెకు ముద్దులు మూట గట్టే కూతురు కలిగింది.

కిందటి సారిలాగా ఘోరం జరగకుండా రాజు పురిటింట అహోరాత్రాలు దాసీలను కాపుంచాడు. కాని దుర్మార్గురాలైన రాజమాత మళ్ళీ దాసీలకు లంచం పెట్టి, వారి చేత రాణికి మత్తుమందు పెట్టించింది. ఒళ్ళు తెలియక పడి ఉన్న బాలింతరాలి పక్కనుంచి పసిబిడ్డను తీసి, ఈ సారి ఎలా మాయం చేదామా అనుకుంటూండగా, పిలిచినట్టుగా వెనుకటి తోడేలే వచ్చి కిటికీ వెలపల నోరు తెరుచుకుని నిలబడింది. తన సమస్య సులువుగా తీరిందనుకుని రాజమాత ఆ చంటిబిడ్డను తోడేలుకు విసిరి వేసింది. తోడేలు ఒడుపుగా ఆ బిడ్డను నోటితో అందుకుని వెళ్ళిపోయింది. వెనకటిలాగే రాజమాత రాణీ మూతికి తన వేలి రక్తం పూసి, పెద్దపెట్టున కేకలు పెట్టి అందరినీ పురిటి గదిలోకి పోగుచేసింది.

రాణీ తన బిడ్డను తానే తిన్నదని అందరూ నమ్మారు.

రాణి ఎలాటి దుస్థితిలో పడిందంటే, ఆమె మెదడు రాయిలాగా అయిపోయింది.



తన అఖరు ఘడియ దగ్గిర పడిందని ఆమెకు తోచింది. అయినా ఆమె తన వ్రతాన్ని భంగం కానివ్వక, పన్నెండో చొక్కా పూర్తి చెయ్యటానికి ఉపక్రమించింది. దాన్ని పూర్తి చెయ్యటం తప్ప ఆమెకు మరేమీ పట్టలేదు.

ఈ లోపుగా రాజభవనంలో ఆమెను గురించి తర్జనభర్జనలు జరిగాయి. రాజు ఆమెను తీసుకుపోయి అరణ్య మధ్యంలో ఉన్న కుటీరంలో వదిలిపెడతా నన్నాడు. ఇందుకు రాజమాత ఎంత మాత్రమూ సమ్మతించలేదు; అలాటి పాపాత్మురాలిని సజీవంగా చితిపైన దహించటమే తగిన


శిక్ష అని ఆమె అన్నది. రాజోద్యోగులూ, న్యాయాధికారులూ కూడా ఆమెతో ఏకీభవించారు. చేసేదిలేక రాజు ఆ సాయంకాలం తన భార్యను సజీవంగా దహించవలసిందిగా శాసించాడు.

నిర్ణయించబడిన వేళకు రాజభటులు వచ్చి ఆమెను ప్రేతభూమికి తీసుకువెళ్ళారు. ఆమె తాను తయారుచేసిన చొక్కాలనూ, పూర్తికావచ్చే చొక్కానూ కూడా తన వెంట తీసుకుని భటుల వెంట బయలుదేరింది. ఆమెను చితి మీద ఎక్కించినప్పుడు కూడా ఆ చొక్కాకు ఆఖరు కుట్లు కుట్టుతూనే ఉన్నది. ఆ పని పూర్తి అవుతూనే ఆమె చితి మీద చివాలున లేచి నిలబడి, "నేనే నే పాపమూ ఎరగను. రాజుగారిని పిలవండి," అని కేక పెట్టింది.

ఆమె నోరు తెరిచి మాట్లాడటం చూసి అందరూ దిగ్భ్రాంతులై చూస్తూ ఉండగా ఎక్కడినుంచో పన్నెండు పక్షులు ఎగిరి వచ్చాయి. ఒక్కొక్కటీ ఆమెను సమీపించటమూ, దానికి ఆమె ఒక చొక్కా కప్పటమూ, వెంటనే అది ఒక అందమైన యువకుడుగా మారటమూ జరిగింది. పన్నెండు పక్షులూ పన్నెండుగురు రాజకుమారులుగా మారారు. వారందరూ కలిసి ఆమెను చితి పై నుంచి కిందికి దించారు.

అదే సమయంలో రాజు అక్కడికి వచ్చాడు. ఏమి జరిగినదీ అతను అర్థం చేసుకునే లోపుగా ఒక స్త్రీ ఒక చంటిపిల్లను ఎత్తుకుని, మరొక చిన్నకుర్రవాణ్ణి నడిపించుకుంటూ అక్కడికి వచ్చి, ఆ పిల్లలను వారి తల్లికి అప్పగించింది. ఈ సంఘటనలన్నీ చూసిన వారి ఆనందానికి మేరలేదు. రాజు తన భార్యతోనూ, బిడ్డలతోనూ ఇంటికి తిరిగి వచ్చాడు. అతను తన సవతితల్లికి ఏమి శిక్ష ఇచ్చాడో మనకు తెలియదు గాని, ఆమె మరెన్నడూ వారి ఆనందానికి అడ్డు రాలేదు.





నూరామడల దూరం దూకినా కూడా హనుమంతుడికి ఆయాసం కలగలేదు. అఖరుకు ఊపిరి కూడా వేగంగా పీల్చలేదు. అందుచేత అతను, "నేను ఎన్ని నూరామడలైన దూక గలను. ఈ సముద్రం దాటటం ఏపాటి?" అనుకున్నాడు. అతను పచ్చిక భూముల మీదుగా, చిన్న పెద్ద కొండలు గల అరణ్యాలమధ్యగా లంకానగరం కేసి నడవ సాగాడు. లంకా పట్టణం చుట్టూ సరళ చెట్లూ, కొండగోగులూ, ఖర్జూరాలూ, జంబీరాలూ, కొండ మల్లెలూ, మొగలి పొదలూ, ఏడాకుల అరటులూ మొదలైన ఎన్నో రకాల చెట్లున్నాయి, అందమైన ఉద్యానాలున్నాయి. నగరం చుట్టూ బంగారు ప్రాకారాలున్నాయి, అగడ్తలున్నాయి. ఎవరూ లోపల ప్రవేశించకుండా భయంకరులైన రాక్షసులు ఆయుధాలతో కాపలా కాస్తున్నారు. లెక్కలేని కోట బురుజులతోనూ, ధ్వజ స్తంభాలతోనూ, ప్రకాశిస్తున్న ఇళ్ళతోనూ అతి మనోహరంగా ఉన్న లంకా నగరం ఎత్తున ఉండటం చేత నిజంగానే దేవ లోకానికి సంబంధించినట్టుగా ఉన్నది.

లంకా నగరమూ, దానికి గల రక్షణలూ, రాక్షసుల కాపలా చూస్తూ ఉంటే హనుమంతుడి కొక ఆలోచన కలిగింది: వానరులు సముద్రం దాటి ఈ లంకకు ఎలా వస్తారు? నూరు యోజనాల సముద్రాన్ని లంఘించ గల వానర వీరులలో హనుమంతుడు గాక, అంగదుడూ, నీలుడూ, సుగ్రీవుడూ మాత్రమే ఉన్నారు. మిగిలిన వాళ్ళ మాటేమిటి?



మహా వీరుడైనప్పటికీ రాము డిక్కడికి వచ్చి ఈ లంకను జయించగలడా అని హను మంతుడికి అనుమానం కలిగింది. సీతను చూసినాక ఈ శంకలను గురించి ఆలో చించవచ్చు ననుకుని హనుమంతుడు లంకలో ప్రవేశించటానికి చిన్న రూపం ధరించాడు. మరీ చిన్న శరీరమైతే త్వరగా కదలలేడు, మరీ పెద్ద శరీరం అందరినీ ఆకర్షిస్తుంది; అందుచేత అన్నివిధాలా అను కూలించే ప్రమాణంలో శరీరాన్ని ఉంచు కుని అతను ముందుకు సాగాడు. లంకలో జొరబడి సీతను వెదకటానికి రాత్రివేళే మేలని అతనికి తోచింది. అందుచేత అతను సూర్యాస్తమయ మయాక పిల్లి ప్రమాణం గల దేహంతో, నాలుగు కాళ్ళమీదా ఒకే సారి గెంతుతూ కోతిలాగే లంక ప్రవేశిం చాడు. లంకా నగరం హనుమంతుడికి అద్భుతంగా కనబడింది. ఏడేసి, ఎనిమిదేసి అంతస్థుల మేడలు, వాటికి వెండి బంగారాల స్తంభాలు, స్ఫటికమణుల అలంకారాలు! ఎక్కడ చూసినా మణులతోనూ, ముత్యాల తోనూ తీర్చిన అలంకరణలు! "ఆహా, ఈ నగరాన్ని వానరులు ఎలా జయిస్తారు!" అనుకున్నాడు హనుమంతుడు.

అకస్మాత్తుగా హనుమంతుడి ముందు ఒక భయంకర వికృతాకారం సాక్షాత్కా రించి, పెద్ద గొంతుతో అరుస్తూ, "ఎవరు నీవు? ఇక్కడి కెందుకు వచ్చావు? నిజం చెప్పకపోతే నీ ప్రాణాలు తీస్తాను!" అన్నది.


"నా సంగతి చెబుతాను గాని నీ వెవతెవు? వికారమైన కళ్ళతో ఈ నగర ద్వారం దగ్గిర ఏం చేస్తున్నావు?" అని హనుమంతుడా ఆకా రాన్ని అడిగాడు.

"నేను ఈ లంకా నగరాన్ని. రావణుడి కింకరిని. ఈ నగరాన్ని నేను రక్షిస్తున్నాను. నన్ను గెలిచి నీవు నగరంలోకి అడుగు పెట్ట లేవు. నిశ్చయంగా నా చేతిలో చస్తావు," అన్నది లంక.




"మరేమీ లేదు. ఈ బురుజులూ, ప్రాకారాలూ గల అందమైన లంకా నగరాన్ని చూడ బుద్ధి పుట్టి వచ్చాను. నగరమంతా చూసి ఎలా వచ్చానో, అలాగే పోతాను. ఇంకేమీ చేయను," అన్నాడు హనుమంతుడు. ఆ మాట విని లంక హనుమంతుణ్ణి అరచేత్తో గట్టిగా చరిచింది. హనుమంతుడొక్క కేక పెట్టి, తన ఎడమ పిడికిలి బిగించి లంకను ఒక్కపోటు పొడిచాడు. దాన్ని చంపాలనే ఉద్దేశం లేకపోవటంచేత అతను అటే బలంగా కూడా పొడవలేదు. కాని ఆ దెబ్బకే లంక కాళ్ళూ, చేతులూ కొట్టుకుంటూ నేల కూలింది.

లంక హనుమంతుడికి ఒక్క నమస్కారం పెట్టి, "కోతిరాజా, నీవు మహా బలుడవు. నా మీద నీ శక్తి చూపక, నన్ను కాపాడు. నేను ఓడిపోయాను. నన్ను ఎవరో వానరుడు వచ్చి జయిస్తాడనీ, అంతటితో రాక్షసులకు చేటు మూడుతుందనీ ఒకప్పుడు బ్రహ్మ చెప్పాడు. ఆ సమయం ఇప్పుడు వచ్చింది. ఇక రాక్షసులకు కీడు తప్పదు. సీతను ఎత్తుకు వచ్చి రావణుడు రాక్షసు లందరికీ నాశనం తెచ్చాడు. నీవు నగరం ప్రవేశించి నీ యిష్టం వచ్చినట్టు చెయ్యి. సీతను కూడా చూడు," అన్నది.



ఈ విధంగా లంకను జయించిన హనుమంతుడు ప్రాకారం ఎక్కి లంకా నగరంలోకి దిగి, ఎడమకాలు ముందు పెట్టి నగరం ప్రవేశించాడు. అతను రాజ మార్గం వెంట పోతుంటే వాద్య ధ్వనులూ, నవ్వులూ వినిపించాయి. ఇళ్ళన్నీ ఎంతో అందంగా రంగు రంగుల పుష్ప మాలలతోనూ, చిత్ర విచిత్రమైన రంగులతోనూ అలంకరించి ఉన్నాయి. మద్యం తాగిన స్త్రీలు త్రిస్థాయిలలో మనోహరంగా పాడి గంధర్వ స్త్రీలను జ్ఞాపకం చేస్తున్నారు.

రాక్షసుల ఇళ్ళలో స్త్రీలు అటూ ఇటూ తిరిగేటప్పుడూ, మేడల మెట్లెక్కేటప్పుడూ





చేసే అందెలు మొదలయిన వాటి ధ్వనులు హనుమంతుడు విన్నాడు. కొన్ని ఇళ్ళలో మంత్రాలు చదువుతున్నారు. ఒక చోట రాక్షససేన విడిసి ఉండటం కనిపించింది.

హనుమంతుడు రావణుడు మొదలైన రాక్షస ప్రముఖులుండే కోటను చేరేసరికి పొద్దు పోయింది. దాని లోపల బంగారపు టిళ్ళూ, బంగారు పూత పూసి, ముత్యాలతో అలంకరించిన ప్రాకారాలూ ఉన్నాయి. దానికి భయంకరులైన రాక్షసులు కాపలా కాస్తున్నారు. ఎవరికీ తెలియకుండా హనుమంతుడు ఆ అంతర్నగరం ప్రవేశించాడు. ప్రతి ఒక్క ఇంటా రథాలూ, ఏనుగులూ, గుర్రాలూ, సింహాసనాలూ ఉన్నాయి. ఎక్కడ చూసినా బాగా తిని, తాగి ఒళ్ళు తెలియని స్థితిలో ఉన్న రాక్షస స్త్రీ పురుషులు అతనికి కనిపించారు.

అతను ధైర్యంగా ప్రతి ఇల్లూ, ఇంటి తోటా పరిశీలిస్తూ, ప్రహస్తుడు, మహాపార్శ్వుడు, కుంభకర్ణుడు, విభీషణుడు, మహోదరుడు, విరూపాక్షుడు, విద్యున్మాలి, వజ్రదంష్ట్రుడు, శుకుడు, సారణుడు, ఇంద్రజిత్తు, జంబుమాలి, రశ్మికేతువు, వజ్రకాయుడు, ధూమ్రాక్షుడు, విద్యుద్రూపుడు, విఘనుడు, శుకనాసుడు, యుద్ధోన్మత్తుడు, ధ్వజగ్రీవుడు, బ్రహ్మకర్ణుడు, ఇంద్రజిహ్వుడు, కరాళుడు మొదలైన రాక్షస ప్రముఖుల ఇళ్ళన్నీ గాలించి రావణుడి ఇంట జొరబడ్డాడు. ఆ ఇంటి ఆవరణలో రంగు రంగుల గుర్రాలూ, ఐరావతాలలాటి ఏనుగులూ, శ్రేష్ఠమైన బంగారు ఆభరణాలు ధరించిన కాపలివాళ్ళూ కనిపించారు. ఆ ఇంట లతాగృహాలూ, చిత్రశాలలూ, క్రీడా గృహాలూ మొదలైనవి వేరువేరుగా ఉన్నాయి. అంతటా మణులు ప్రకాశిస్తున్నాయి. ఆ ఇంట మంచాలూ, పీటలూ, పాత్రలూ, సమస్తమూ బంగారంతో చేసినవే. ఎక్కడ

చూసినా పుష్పమాలలూ, సుగంధ దీపాలూ, ధూపాలూ కనిపించాయి. విశ్వకర్మ నిర్మించిన ఆ గృహం కన్న అందమైనది ప్రపంచంలో ఎక్కడా లేదు. అక్కడే పుష్పక విమానం కూడా హనుమంతుడికి కనిపించింది.

అత్యద్భుతమైన పుష్పక విమానాన్ని వివరంగా చూసి హనుమంతుడు రావణుడి శయ్యాగారానికి వెళ్ళాడు. అర్థరాత్రి దాటింది. అందరూ నిద్రపోతున్నారు. అక్కడ హనుమంతుడికి వెయ్యి మంది స్త్రీలు కనిపించారు. వారిలో చాలామంది అడ్డదిడ్డంగా పడుకుని ఉన్నారు. కొందరి చేతుల్లో ఇంకా వాద్యాలు మొదలైనవి ఉన్నాయి. వారిలో చాలామంది సౌందర్యవతులున్నారు. వారందరూ రావణుడి భార్యలు. వారిలో ఋషుల స్త్రీలూ, దేవ గంధర్వ స్త్రీలూ, రాక్షస స్త్రీలూ ఉన్నారు. కాని ఒక్కతె కూడా బలాత్కారంగా తెచ్చినదికాదు. అందరికీ అతడిపై ప్రేమ ఉన్నది.

రావణుడు ఒక పక్కగా శయ్యపై నిద్రపోతున్నాడు. అతను తన నల్లని శరీరానికి ఎర్రని చందనం పూసుకుని, బంగారు అలంకారాలు గల బట్టలు ధరించి మందర పర్వతంలాగా ఉన్నాడు. రావణుడికి



సమీపంగా వెళ్ళిన హనుమంతుడు భయపడ్డ వాడిలాగా వెనక్కు వెళ్ళి, పక్కనే ఉన్న మెట్ల మీది కెక్కి, అక్కడి నుంచి రావణుణ్ణి పరీక్షించాడు. నిద్రపోతున్న స్త్రీలలో సీత ఉన్నదేమోనని అతను చూడటంలో, అతని కళ్ళు రావణుడి పక్కనే పడుకుని ఉన్న మందోదరి పై పడ్డాయి. ఆమెను చూసి సీతే అనుకుని హనుమంతుడు ఒక్క క్షణంపాటు సంతోషించి, మరుక్షణం అనుమానంలో పడ్డాడు.

రాముణ్ణి ఎడబాసిన సీతకు నిద్రాహారాలూ, అలంకరణలూ, తాగుడూ ఉంటాయా? అందుచేత ఆమె సీత అయి



ఉండదని హనుమంతుడు నిశ్చయించు కున్నాడు. అతనికి అనేక రకాల స్త్రీలు కని పించారు గాని సీత కనిపించలేదు. సీత ప్రాణాలతో ఉంటే ఇందరు స్త్రీల మధ్యగాక ఇంకెక్కడో ఉంటుందా? సీత ఆత్మహత్య చేసుకున్నదేమో నని హనుమంతుడికి అను మానం కలిగింది. ఇంత యత్నమూ చేసి చివరకు సీతను చూడకుండానే తిరిగి పోవలసివస్తుందా అని అతను భయపడ్డాడు.

హనుమంతుడు మిగిలిన లంక యావత్తూ వెతకటానికి నిశ్చయించు కున్నాడు. పెడగా అనేక ఇళ్ళున్నాయి. కొన్ని మేడలు, కొన్ని ఇళ్ళలో నేలమాళిగ లున్నాయి. హనుమంతుడు అన్ని ఇళ్ళలోకీ జొరబడి అంతటా సీత కోసం వెతికాడు. ఆఖరుకు వీధులూ, మంటపాలూ, తిన్నెలూ, బావులూకూడా వెతికాడు. సీత అసలు లంక దాక రానే లేదేమో, రావణుడు తెచ్చే టప్పుడు మార్గ మధ్యానో, సముద్రంలోనో పడిపోయిందేమో నని కూడా అతనికి తోచింది. తాను సీతను చూడక తిరిగి పోతే రాముడు చస్తాడు, రాముడి తమ్ముడు చస్తారు. సుగ్రీవుడూ, అంగదుడూ చస్తారు. అందుచేత సీత కనబడిన దాకా తాను లంకను విడవరాదు. ఇక్కడే ఏ వనంలోనో పళ్ళూ ఫలాలూ తింటూ ఉండి, సీతను చూడలేకపోయిన పక్షంలో ప్రాయోపవేశం చెయ్యటం మంచిదని హనుమంతుడు తీర్మా నించుకున్నాడు.

రాత్రి అయిపో వచ్చింది. హనుమంతుడు ప్రాకారంమీదుగా దూకి చుట్టూ చూసేసరికి అతనికి అశోకవనం కనిపించింది. అక్కడ కూడా సీత కోసం వెతకవచ్చు నని అతనికి తోచింది. ప్రాకారం మీది నుంచి చూస్తే అశోక వనంలో అశోక వృక్షాలతో బాటు మామిడి చెట్లూ, సంపెంగ చెట్లూ, ఇతర వృక్షాలూ, దట్టంగా అల్లుకుని ఉన్న లతలూ, నానా రకాల పక్షులూ ఉన్నట్టు


Sankar

తెలిసింది. హనుమంతుడు విడిచిన బాణం లాగా ఆ చెట్ల మీదుగా పరిగెత్తసాగాడు. అతని వేగానికి చెట్లు పూలను రాల్చాయి, పక్షులు గోల చేస్తూ ఎగిరాయి. హనుమంతుడు ఆ చెట్ల మీదుగా పోతూ ఆకులూ, పళ్ళూ రాల్చి చెట్లను మోడు చేశాడు, లతలను చిందరవందర చేశాడు.

అశోక వనంలో అనేక రకాల అందమైన కట్టడాలున్నాయి. కృత్రిమ వృక్షాలూ, దిగుడు బావులూ ఉన్నాయి. ఒక చోట ఒక క్రీడా పర్వతం ఉన్నది. దాని చుట్టూ చెట్లున్నాయి. దానిమీద రాతి ఇళ్ళున్నాయి. దాని పైనుంచి ఒక నది కిందికి ప్రవహిస్తున్నది. ఆ నదికి దూరంగా తామర తంపర కనిపించింది. అక్కడ చల్లని నీరు గల కృత్రిమమైన తటాకం ఒకటి ఉన్నది. దానికి రత్నాల మెట్లున్నాయి. ముత్యాలు ఇసుకలాగా పోసి ఉన్నాయి. దాని చుట్టూ అందమైన చెట్లూ, గొప్ప మేడలూ ఉన్నాయి.

హనుమంతుడికి దట్టమైన ఆకులూ, బంగారు అరుగులూ గల శింశుపా వృక్షం ఒకటి కనిపించింది. అతను కొన్ని బంగారు వృక్షాలనూ, వాటి మధ్య గల ఒక అశోక వృక్షాన్ని చూసి ఆశ్చర్యపడ్డాడు. ఆ అశోక చెట్టు గాలికి కదిలినప్పుడల్లా గజ్జెలమోత వినిపించింది.


అతను శింశుపా వృక్షం ఎక్కి, " ఈ అశోకవనం ఇంత అందంగా ఉన్నదే, సీత రోజూ ఇక్కడికి రాక మానదు. ఆమెకు వనవిహారం ఇష్టం. ఆమె విహరించటానికి ఈ వనం తగి ఉన్నది, స్నానమాడటానికి ఈ జలాశయం కూడా తగి ఉన్నది. రాముణ్ణి తలచుకుని దుఃఖించటానికైనా ఇది ఎంతో అనువైన చోటు. సీతకు ఈ వనమూ, ఈ వనానికి సీతా తగి ఉంటారు. ఆమె జీవించే ఉండాలి గాని, ఇక్కడికి రాకుండా ఉండదు ; నేనామెను తప్పక చూస్తాను కూడా !" అనుకున్నాడు.



25. లుంగ్ మేన్ బుద్ధుడు

హోనాన్‌పు వద్ద లుంగ్ మేన్ లోయ లోని ఈ బుద్ధ విగ్రహం క్రీ. శ. 4 వ శతాబ్దిలో చెక్కబడింది. ఇది రాతి గుహలలో కొండరాయి నుంచి మలచినది. అఫ్ఘానిస్తానం నుంచి చీనాకు వెళ్ళిన గాంధార శిల్పం ఈ అద్భుత విగ్రహంలో కనిపిస్తుంది. ఈ ప్రాంతాల ఇంకా పెద్ద బుద్ధ విగ్రహాలున్నాయి.





1. చిన్నం శేషారావు, తాడికొండ

నేను సరిగా వ్రాయలేను, చదవలేను. గాని "చందమామ" సహవాసం వల్ల యిప్పుడు బాగా చదవ గలుగుచున్నాను. అందుకు నా వందనములు స్వీకరిస్తారా, మరే బహుమతినైనా కోరెదరా?

"చందమామ" చదివే అలవాటు పిన్నలలోనూ, పెద్దలలోనూ పెంచటానికే పుట్టింది. ఆ ఆశయం నెరవేరటమే మాకు పెద్ద బహుమానం.

2. సోమంచి శోభారాణి, ఉండి

"ఆ శత్రులపాలిటి బ్రహ్మజెముడే నిన్ను తిరిగి నా పరం చేసాడు" అని బ్రహ్మదండి [రాకాశిలోయ] అన్నాడు. మచ్చలేని చందమామకి ఈ మచ్చ ఏమిటి, మామా?

అందులో అచ్చు తప్పేమీ లేదు. బ్రహ్మదండి భాషే అంత.

3. కె. ఎల్. రావు, విశాఖపట్నం

అన్నయ్యా, చైనావారితో ఇంత గొడవ జరిగాక కూడా యింకా చైనా కథలే వేయాలా?

అదివరకు చైనా జానపద కథలు వేసింది వారిపై గల అభిమానం కొద్దీ కాదే!

4. వి. శ్రీనివాసరావు, ఖుర్దారోడ్డు

అన్నయ్యా, మన గెలాక్సీ పేరేమిటి? సూర్యునికి మిక్కిలి దగ్గరగా నున్న నక్షత్రము ఎంత దూరములో కలదు?

మన గెలాక్సీని "పాలవెల్లి" అంటున్నాం. సూర్యుడికి దగ్గిరగా ఉన్న నక్షత్రం "ప్రాక్సిమా సెంటారై"; ఇది మనకూ సూర్యుడికీ మధ్య ఉండే దూరానికి 260,000 రెట్లు హెచ్చు దూరంలో ఉన్నది. సెకండుకు 186,000 మైళ్ళు ప్రయాణించే కాంతి ఈ దూరం ప్రయాణించటానికి 4 సంవత్సరాల కన్న హెచ్చు కాలం పట్టుతుంది.

5. *కె. చొక్కలింగం పిళ్ళై, వెంకట్రామాపురం*

సూర్యుడు పెద్ద అగ్నిగోళం. వస్తువు మండాలి అంటే ఆక్సిజన్ అవసరం. అయితే సూర్యునికి ఆక్సిజన్ ఎలా సరఫరా అవుతుంది? సూర్యుడు ఆక్సిజన్ లేకనే వెలుగుతాడా?

సూర్యుడు పూరిల్లు తగలబడుతున్నట్టుగా తగలబడే గోళం కాదు. అది ఉష్ణగోళం. దాని లోపల అనేక లక్షల డిగ్రీల వేడి ఉన్నది. ఆ వేడికి సృష్టిలో ఉండే ఏ పదార్థమైనా ప్రజ్వలిస్తుంది. ప్రజ్వలించటం వేరు, మండటం వేరు. కట్టెలు మొదలైనవి ఆక్సిజన్ సహాయంతో మండి రాసాయనికమైన మార్పు పొందుతాయి. ఎలెక్ట్రిక్ బల్బు మండదు, విద్యుచ్ఛక్తికి వెలుగుతుంది. దానిలో ఉండే ఫిలమెంటులో మార్పేమీ ఉండదు. అలాగే గాస్ లైట్ల వత్తులూ, బాగా కాల్చిన ఇనుమూ వేడెక్కి ప్రకాశిస్తాయి. ఇలా ప్రజ్వలించే పదార్థాలు వాయు రూపంలో సూర్యుడిలో ఉన్నాయి.

6. *కె. శ్రీనివాసులు నాయుడు, కడప*

ఆకాశం నీలముగా ఎందుకుంటుంది? అంతరిక్షంలో ఎంత దూరం పోయినా అదే రంగు ఉంటుందా?


రాత్రిపూట మనకు ఆకాశం ఏ రంగులో కనిపిస్తుందో అదే ఆకాశం అసలు రంగు. భూమికి చేరువగా ఉండే దట్టమైన గాలిపొరలలో సూర్యకాంతి తాలూకు నీలం కిరణాలు చెదరటం వల్ల మనకు ఆకాశం ఆ రంగుగా కనిపిస్తుంది. దూరాన ఉన్న కొండలు నీలంగా కనిపించేది కూడా అందుకే. అంతరిక్ష నౌకలలో తిరిగిన వారు దట్టమైన గాలి పొరలకు ఎగువగా తిరగటం చేత వారికి ఆకాశం పగలు కూడా నల్లగానే కనిపించింది. కాని వారు భూమి కేసి చూస్తే భూమి నీలంగా కనిపిస్తుంది. ఈ మాట తెరిష్కోవ ఇటీవల మద్రాసులో కూడా చెప్పింది.

7. *స్వర్గం లక్ష్మీనారాయణ, కొత్తపల్లి*

మామయ్యా, చంద్రుడు తన చుట్టూ తాను తిరుగును గదా, చంద్రుని లోని ఇవతలి భాగమే యెల్లప్పుడు మనకు కనిపించుచున్నది, కాని అవతలి భాగము ఎందుకు కనిపించుట లేదు?

చంద్రుడు తన చుట్టూ తాను ఒకసారి తిరిగేసరికి భూమిచుట్టూ ఒకసారి తిరిగి వస్తాడు. అందుచేత మనకు ఎప్పుడూ ఒక సగమే కనిపిస్తుంది. మనం గుడి చుట్టూ ఇలాగే ప్రదక్షిణం చేస్తాం. గుడిని ఒకసారి చుట్టి వచ్చేసరికి మనం ఒక ఆత్మ ప్రదక్షిణ చేస్తాం. గుడిలో ఉండే దేవుడు మనని చూడ గలిగితే ఆ దేవుడికి మన కుడి పార్శ్వమే అస్తమానమూ కనిపిస్తుంది.

Photo by R. N. A. Balakrishnan




బహుమతి
పొందిన వ్యాఖ్య

నందనవనములో

పంపినవారు :
బి. ఆర్. గాంధీ, మదిర


Photo by R. N. A. Balakrishnan



బహుమతి
పొందిన వ్యాఖ్య

సుందరవలయము

పంపినవారు :
బి. ఆర్. గాంధీ, మదిర



సూర్యుడి "కిరీటం"

సూర్యుణ్ణి ఒకప్పుడు గ్రహాలకు రాజుగా భావించేవారు. రాజుకు కిరీటం ఉండాలి గద. సూర్యుడికి "కొరోనా" ఉన్నది. "కొరోనా" అంటే కిరీటమనే అర్థం.

సూర్యుడి "కొరోనా" అన్నది ఒక కాంతి వలయం. అది సూర్యబింబం చుట్టూ అనేక లక్షల కిలోమీటర్ల దూరం ఆకాశంలోకి వ్యాపించి ఉంటుంది. "కొరోనా" కాంతి చంద్రుడి కాంతిలో సుమారు సగం ఉంటుంది. సూర్యుడి కాంతి దాని కాంతి కన్న అనేక వేల రెట్లు హెచ్చు కావటం చేత అది మనకు గ్రహణ సమయంలో తప్ప కనబడదు. శాస్త్రజ్ఞులు ఈ కాంతి వలయాన్ని సంపూర్ణ సూర్యగ్రహణమప్పుడే మొట్టమొదట కనిపెట్టారు.

ఒకప్పుడు శాస్త్రజ్ఞులు "కొరోనా" స్వరూపాన్ని చిత్రించారు. సంపూర్ణ సూర్యగ్రహణం 2 లగాయతు 8 నిమిషాలలో ముగుస్తుంది గనక ఆ సమయం ఒక్క చిత్రం తయారు చేయటానికే గట్టిగా చాలేది కాదు. ఈ నాడు టెలి కామెరాలతో "కొరోనా"కు వందల కొద్దీ ఫొటోలు తీయవచ్చు.

సూర్యుడి చుట్టూ కాంతివలయం మాత్రమేగాక, బింబం అంచు వెంబడి లేచిన జ్వాలాతోరణాలు కూడా గ్రహణ మప్పుడు కనిపిస్తాయి. (బొమ్మలో చూడండి.) వాటిలో కొన్ని మేఘాలలాగా ఉంటాయి, కొన్ని జలయంత్రాలలాగుంటాయి. వాటిలో కొన్ని నిజంగా మేఘాలే—అగ్నిమేఘాలు. అవి సూర్యుడి వాతావరణంలో తేలుతూ అనేక గంటలపాటు, ఒక్కొక్కప్పుడు అనేక రోజులపాటు ఉండి క్రమంగా కరిగిపోతాయి. వాటి ప్రమాణం చాలా హెచ్చు.

మరికొన్ని సూర్యుడి నుంచి పైకి చిమ్మే జ్వాలలు. ఇవి కొన్ని లక్షల కిలోమీటర్ల ఎత్తుకు పోతాయి. 1938 లో లేచిన ఒక జ్వాల 15 లక్షల కిలోమీటర్ల ఎత్తుకు చిమ్మటం శాస్త్రజ్ఞులు గమనించారు.

టెలిస్కోపులు కనిపెట్టిన తరువాత సూర్యుణ్ణి గురించి ఎన్నో విషయాలు తెలిశాయి. అంతకు పూర్వం సూర్యుడంటే తెల్లని రంగు వచ్చేదాకా కాలిన ఒక బ్రహ్మాండమైన ఇనప గోళంలాటి దనుకునేవారు. కాని సూర్యుడిలో ఉన్న వేడికి ఏ పదార్థమూ ఘనస్థితిలో ఉండ లేదు, ద్రవస్థితిలోనూ ఉండలేదు. సూర్యుడు ప్రజ్వలించే వాయువుల ముద్ద. వేలూ, లక్షలూ డిగ్రీల వేడికి వాయువు చలనం లేకుండా ఉండటం సాధ్యంకాదు. సూర్యుడిలోని వాయువులు తీవ్రమైన శక్తితో కదులుతూ ఉంటాయి. ఆ శక్తి ముందు భూమి పై వీచే మారు తాల శక్తి ఎందుకూ పనికిరాదు.

సూర్యగోళం అనేక వందల కోట్ల ఏళ్ళనుంచీ ఇలాగే ఉన్నది. ఇంతకాలమూ ప్రతి క్షణమూ అందులో అపారమైన వాయు సంచలనం సాగుతూనే ఉన్నది. సూర్యుడిలో సాగే అగ్ని తుఫానులతో పోల్చితే మనం చూసే తుఫానులు చంటిబిడ్డ శ్వాసలాటివి.

సూర్యుడిలో బ్రహ్మాండమైన మచ్చలు ఏర్పడుతూ ఉంటాయి. వాటినుంచి బ్రహ్మాండ మైన విద్యుత్ప్రవాహాలు విశ్వాంతరాళంలోకి ప్రసారమవుతూంటాయి. సూర్యగోళంలో అప్పుడప్పుడూ కలిగే బ్రహ్మాండమైన పేలుడులకు ప్రజ్వలించే వాయువులు సెకండుకు 400 కిలో మీటర్ల వేగంతో ఆకాశంలోకి లేస్తాయి. (స్పూత్నిక్కుల ఆరంభ వేగం సెకండుకు 11 చిల్లర కిలో మీటర్లు.) పది నిమిషాల కాలంలో ఈ జ్వాలలు భూమి నుంచి చంద్రు డున్నంత దూరం ప్రయాణిస్తాయి. చంద్రుడు ఈ జ్వాలల దారికి అడ్డం వచ్చిన పక్షంలో కొద్ది క్షణాల లోపల అది పూర్తిగా అంటుకుని మండుతుంది.

గ్రహణం లేని సమయంలోకూడా సూర్యగోళం మీది నుంచి పైకి లేచే జ్వాలా తోర ణాలను గమనించే సదుపాయాలను శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. ఇందుకొరకు ప్రత్యేకమైన టెలిస్కోపులు కూడా ఉన్నాయి. ఈ జ్వాలా తోరణాలు పైకి లేవటం ఫోటోలు తియ్యటమే గాక సినిమాలుకుడా తీస్తున్నారు. అనేక గంటలూ, రోజులూ పట్టే సౌరజ్వాలల 'జీవితాన్ని' ఈ సినిమాలు కొద్ది నిమిషాలలో ప్రదర్శిస్తాయి.

సౌరజ్వాలల ఉధృతానికీ, సూర్యుడిలోని మచ్చలకూ సంబంధం ఉన్నట్టు కని పిస్తుంది. సూర్యుడిలోని మచ్చల సంఖ్య హెచ్చడమూ, తగ్గడమూ పదకొండేళ్ళ కొకసారి జరుగుతుంది. ఇవి సూర్యబింబం కాంతితో పోల్చితే నల్లగా ఉంటాయి గనక మనం మామూలుగా వాటిని చూడలేం. కాని వాటి వేడి 5,000 డిగ్రీలుంటుంది. వాటిని చూడ గలిగినట్టయితే సూర్యబింబం మనకు గుండ్రని పళ్లెంలాగా కాక పీచులు రేగిన బంతిలాగా కనబడుతుంది. ఆ పీచుల ఆకారం అనుక్షణమూ మారుతూ ఉంటుంది.

గత నూరు కోట్ల సంవత్సరాల కాలంలో సూర్యుడి వేడి ఏమాత్రమూ మారలేదని శాస్త్రవేత్తలు నిరూపించారు. కనుక మరి కొన్ని వందల సంవత్సరాల దాకా సూర్యుడి "కిరీటానికి" చలనం ఉండదనుకోవచ్చు.

ఫోటోవ్యాఖ్యల పోటీ :: బహుమానం రు. 10 లు

ఈ ఫొటోల వ్యాఖ్యలు 1964 ఫిబ్రవరి నెల సంచికలో ప్రకటింపబడును.





★ పై ఫోటోలకు సరిఐన వ్యాఖ్యలు ఒక్క మాటలోగానీ, చిన్న వాక్యంలోగానీ కావాలి. (రెండు వ్యాఖ్యలకూ సంబంధం వుండాలి.)

★ డిశెంబర్ నెల 20-వ తేదీలోగా వ్యాఖ్యలు మాకు చేరాలి. తరువాత చేరే వ్యాఖ్యలు ఎంత మాత్రమూ పరిశీలింపబడవు.

★ మాకు చేరిన వ్యాఖ్యలలో అత్యుత్తమంగా వున్న సెట్టుకు (రెండు వ్యాఖ్యలకు కలిపి) రు. 10/లు బహుమానం.

★ వ్యాఖ్యలు రెండూ పోస్టుకార్డుపైన వ్రాసి, ఈ అడ్రసుకు పంపాలి:—చందమామ ఫోటో వ్యాఖ్యల పోటీ, మద్రాసు—26.

డిశెంబర్ నెల పోటీ ఫలితాలు

మొదటి ఫోటో : నందనవనములో

రెండవ ఫోటో : సుందరవలయము

పంపినవారు : బి. రామక్రిషన్ గాంధీ,

మదిర, (ఖమ్మంమెట్ జిల్లా)

బహుమతి మొత్తం రు. 10/– ఈ నెలాఖరులోగా పంపబడుతుంది

Printed by B. NAGI REDDI at the B. N. K. Press Private Ltd., and Published by B. VENUGOPAL REDDI for Sarada Binding Works, 2 & 3, Arcot Road, Madras-26. Controlling Editor : 'CHAKRAPANI'

కీళ్ళ నొప్పిని పోగొట్టుకోండి ఇదుగో

అమృతాంజనము

శమనం కలిగించే 10 రకాల ఔషధాలు చేరి ఉండడంచేత అమృతాంజన్ అమోఘమైన శ్రమ నివారిణి. అతి నాజూకుగా ఉపయోగించుకోవచ్చు కాబట్టి ఒక సీసా నెలల తరబడి వస్తుంది. 70 ఏళ్ళ కీర్తిపొందిన నమ్మకమైన ఇంటిమందు. అమృతాంజన్ కండల నొప్పులకు, బెణుకు, తలనొప్పి, గుండె జలుబు ఇతర నొప్పులు జలుబులు బాధలకుకూడా అమోఘమైనది. సంసార తాపత్రయాలు వాతావరణపు మార్పులు నొప్పులు, జలుబులు ఇతర బాధలు, కలిగిస్తాయి. అవసరానికి అనువుగా ఒక అమృతాంజన్ సీసా ఉంచండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ క్రొత్తగా అట్ట పెట్టెలో వస్తూంది. సీసా 'అలూ' క్యాప్‌తో సీలు చేసి ఉంటుంది.


అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు . బొంబాయి . కలకత్తా . ఢిల్లీ

WT-AM-2330

వాటర్‌బరీస్

విటమిన్ కాంపౌండ్‌ను

మీరు ఎపుడు తీసుకోవాలి?



■ వాటర్ బరీస్ విటమిన్ కాంపౌండు, పిల్లలకు పెద్దవారికి, అన్ని వాతావరణములలోను... సంవత్సరములో అన్ని కాలములందు ... సిఫారసు చేయబడిన సాధారణమైన టానిక్.

■ ఎక్కువగా విటమిన్ బి కాంప్లెక్స్, మాల్ట్ ఎక్స్ట్రాక్టు మరియు ఆరోగ్యమునకు, సత్తువకు ముఖ్యావసరమైన ఇతర పదార్థములు కలిగి వాటర్ బరీస్ విటమిన్ కాంపౌండు ఆకలిని పుట్టించి సుఖముగా నుంచును.

వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండు

వార్నర్-లేంబర్ట్ ఫార్మసూటికల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతలలో యు. ఎస్. ఎలో స్థాపితము)

WLY-9 TEL

ఇప్పుడు!

విూ ప్రియమైన



(పౌడర్ రూపంలో)

ట్యూబ్

ప్యాకింగ్‌లో కూడా లభించుచున్నది





- చిందిపోదు
- పారుపోదు
- పగిలిపోదు.

కార్డి బిగటగలది గనుక వనితలకు కూడా మంచిది

సోల్ ఏజెంట్లు మరియు ఎగుమతి దార్లు:
ఎమ్.ఎమ్. జంతట్‌వాలా, అహమదాబాద్.1
ఏజెంట్లు:
సి. నరోత్తమ్ అండ్ కొ., బొంబాయి-2 TEL



పెప్స్ గొంతు మరియు

గుండె బిళ్లలను
మీరు
సేవించేయడల
మీ దగ్గు త్వరితంగా పోవును

పెప్సను చప్పరించి, నొప్పిని నివారించే చర్యను జరుపునట్టి అందలి శమనకర ఆవిరులను ఆస్వాదించండి, అవి గొంతు నొప్పి, రొమ్ము పడిశెము, దగ్గు లేక జలుబును గలిగించే క్రిములను చంపును. పెప్స తక్షణ నివారణను గలిగించి క్రిములను నిర్మూలించును.



ఇందులో హానికర ఓషధులు లేవు పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.
రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు, దగ్గులను త్వరితంగా నివారించును

మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

FPY-55-TEL


మద్రాసు రాష్ట్రమునకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

M/s. మెహాతీ అండ్ కో.,

మదరాసు - 3.



సింధూర్ పిక్చర్స్
ఛిత్తూర్ రాణి
పద్మిని



మహాభారతం